


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 12-09-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 03 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పనిపట్ల అంకితభావం గొప్పది



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన న ృపేంద్ర మిశ్రా పదవీ విరమణ కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా జరిగింది. ఆయన గత ఐదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వంలో సీనియర్ అధికారిగా సేవలు అందించారని తరువాయి 2లో..

## అయొధ్య విచారణను ప్రత్యక్ష ప్రసారం చేయాలి

### సుప్రీంలో పిటిషన్ దాఖలు



ఢిల్లీ : అయోధ్య కేసులో రోజువారీ చేపడుతున్న విచారణను ప్రత్యక్షప్రసారం చేయాలంటూ బుధవారం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం తరువాయి 2లో..

## ప్రభుత్వ పాఠశాలల్లో

# కనీస వసతుల కల్పన



- స్కూళ్లలో చేపట్టే పనుల్లో నాణ్యత ఉండాలి
- ప్రతీ మండాలనికి ఓ ప్రభుత్వ జూనియర్ కాలేజీ
- పూర్వ విద్యార్థుల సహకారం అవసరం
- ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి

అమరావతి: నాడు-నేడు కార్యక్రమం ద్వారా రానున్న రోజుల్లో 44,512 ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ మండాలనికి ఓ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఉండాలని.. ఆ మేరకు కార్యాచరణ సిద్ధం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న హైస్కూళ్లను క్రమ పద్ధతిలో జూనియర్ కాలేజీ స్థాయికి తీసుకువెళ్లాలని.. అందుకు ఎక్కడెక్కడ.. ఏం చేయాలి.. ఎలా చేయాలి.. ఏ ప్రాంతాల్లో చేయాలన్న దానిపై ఒక ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. నాడు-నేడు కార్యక్రమం మొదటివిడతలో భాగంగా 15,410 పాఠశాలల్లో 9 రకాల కనీస వసతులు కల్పించనున్నట్లు సీఎం జగన్ స్పష్టం చేశారు. స్కూళ్లలో చేపట్టే పనుల్లో నాణ్యత ఉండాలని.. దాంట్లో రాజీపడవద్దని సీఎం అధికారులకు సూచించారు. మార్చి 14, 2020 నాటికి నాడు-నేడు కింద తొలిదశ పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు తెలిపారు. స్కూళ్ల బాగు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తల్లిదండ్రులు ప్రశంసిస్తున్నారంటూ అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. బడుల బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులదే అన్న భావన వారిలో కలిగించాలని సీఎం పేర్కొన్నారు. స్కూళ్లను బాగు చేయడంలో పూర్వ విద్యార్థుల సహకారం తీసుకోవాలన్నారు.

### వచ్చే ఏడాది నుంచి ఇంగ్లీషు మాధ్యమంలో బోధన

వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియంలో బోధన.. ఆ తర్వాత 9,10 తరగతులకు ఇంగ్లీషు మీడియంలో బోధన ప్రవేశపెట్టనున్నట్లు సీఎం జగన్ తెలిపారు. ఈ మేరకు 70 వేల మంది టీచర్లకు ఇంగ్లీషు మీడియం బోధనలో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. డైట్స్‌ను బలోపేతం చేసి అక్కడ కూడా ఇంగ్లీషులో బోధన ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయమని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా టీచర్లు ఉండేలా కసరత్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఏడాది జనవరిలో ఖాళీల భర్తీని తరువాయి 2లో..

## వరద సాయం

- గోదావరి జిల్లాలకు రూ. 10 కోట్ల నిధులు విడుదల చేస్తూ జీవో జారీ
- రూ. 5వేల చొప్పున బాధిత కుటుంబాలకు అందజేత



అమరావతి: ఉభయ గోదావరి జిల్లాలో వరద బాధితులను ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇందులో భాగంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలకు ప్రత్యేక సాయంగా రూ. 10 కోట్ల 9 లక్షల 20వేలను విడుదల చేసింది. ఈ మేరకు ఏపీ ఆర్థిక శాఖ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. గోదావరి వరదల కారణంగా ఇళ్లు నష్టపోయిన కుటుంబాలకు రూ. 5వేల చొప్పున సాయం అందజేసేందుకు ఈ నిధులను మంజూరు చేసింది. వరదల కారణంగా ఒకవారంపాటు నీటిలో మునిగిపోయి ధ్వంసమైన, శిథిలమైన ఇళ్లకు సాయంగా రూ. 5 వేల చొప్పున వైఎస్ జగన్ ప్రభుత్వం అందించనుంది. తరువాయి 2లో..



దళితులపై దాడులుచేసి ఛలో ఆత్మకూరు అంటే ఎలా? — వార్త 2లో..

తక్షణమే అన్నా క్యాంటీన్లు తెరవాలి — వార్త 3లో..

సీఎం జగన్ వంద రోజుల పరిపాలన పట్ల హర్షాతిరేకాలు — వార్త 5లో..

అవినీతి లేని పాలనే సీఎం జగన్ ధ్యేయం — వార్త 8లో..

## కశ్మీర్‌లోకి 40 మంది

# ఉగ్రవాదుల ఎంట్రీ..

### నిఘా వర్గాల హెచ్చరిక



శ్రీనగర్ : వాస్తవాధీన రేఖను దాటి దాదాపు 40 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్ నుంచి భారత్‌లోకి అడుగుపెట్టినట్టు భద్రతా దళాలు పేర్కొన్నాయి. వీరు దేశంలో పలు కీలక స్థావరాలపై దాడులకు తెగబడవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. సరిహద్దు వెంబడి పలు ప్రాంతాల్లో ఉగ్రవాదులు భారత భూభాగంలోకి చొరబడేందుకు చేసిన ప్రయత్నాలను తాము చాలావరకూ భగ్నం చేశామని, ఈ ప్రక్రియలో కొంత మంది సరిహద్దును దాటి భారత భూభాగంలోకి ప్రవేశించే అవకాశం ఉందని జమ్ము కశ్మీర్ పోలీస్ డైరెక్టర్ జనరల్ దిల్బాగ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌లోకి చొరబాట్లు పెరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో భద్రతా దళాలు సరిహద్దు వెంట నిఘాను ముమ్మరం చేశాయని సింగ్ తెలిపారు. కశ్మీర్ లోయలో అలజడి రేపేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నామని చెప్పారు.

## శాంతి భద్రతలకు

# విఘాతం కలిగిస్తే సహించేది లేదు



- రాజకీయ లబ్ధికోసమే టీడీపీ ఛలో ఆత్మకూరు నిర్వహిస్తోంది
- టీడీపీ అరాచక పాలనపై హెూంమంత్రి సుచరిత ఆరోపణ

కాకినాడ : రాజకీయ లబ్ధి కోసమే టీడీపీ చలో ఆత్మకూరు కార్యక్రమం చేపడుతోందని హెూం మంత్రి మేకతోటి సుచరిత ఆరోపించారు. గత ఐదేళ్ల టీడీపీ పాలనలో పల్నాడులో అరాచకమైన పాలన సాగిందని విమర్శించారు. బుధవారం ఆమె కాకినాడలో మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ నేతలు పల్నాడు ప్రాంత ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. అక్కడ అందరు ప్రశాంతంగా ఉన్నా.. ఏదో జరిగిందని క్రియేట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. పల్నాడులో శాంతి భద్రతలకు విఘాతం తరువాయి 2లో..

## నిమజ్జనంలో అపశృతి..

### చావుతో పోరాడిన యువకుడు .. బ్యారేజ్ వద్ద భద్రత కట్టుదిట్టం

విజయవాడ : వినాయక నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. ప్రకాశం బ్యారేజ్ లోని సీతమ్మ వారి పాదాల ఘాట్ వద్ద గణేష్ నిమజ్జానాన్ని తిలకిస్తున్న ఓ యువకుడు బ్యారేజ్‌లో పడిపోయాడు. వరద ప్రవాహానికి ఆ యువకుడు చాలా దూరం కొట్టుకు పోయాడు. ఎన్‌డీఆర్ఎఫ్ బృందం అప్రమత్తం కావడంతో యువకుడు తరువాయి 2లో..






# అధికార యంత్రాంగం తీరు ఇంకా మెరుగుపడాలి

## జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్



విశాఖ సిటీః గత మూడు నెలలుగా స్పందన కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారానికై అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరు ఇంకా మెరుగుపడాల్సి వున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం జరిగిన తీరుపై ప్రజల అభిప్రాయాలను సేకరించగా 59 శాతం మంది సంతృప్తి చెందగా మిగిలిన 41 శాతం మంది ఇంకా మెరుగైన పరిష్కారం సాధ్యమౌతుందని అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు. అక్టోబర్ నెల రెండవ వారంలో ఫిర్యాదుల పరిష్కార నాణ్యతపై కలెక్టర్లు, ఎంఆర్‌ఓలు., యండిఓలు, మునిసిపల్ కమిషనర్లతో రాష్ట్రస్థాయి వర్క్ షాప్‌ను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీ కలెక్టర్ కార్యాలయంలో మాజీ సైనికుల, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికై, వారి సంఘాలతో సమన్వయం చేసుకుని, ప్రత్యేక సెల్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగాల పోటీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించినందుకు పంచాయతీరాజ్ శాఖను, జిల్లా కలెక్టర్లు, యంత్రాంగాన్ని ఆయన అభినందించారు.

అక్టోబర్ 2 నుంచి సచివాలయాలు ప్రారంభమైన తరువాత కొత్తగా పింఛన్లు, రేషన్ కార్డులు కావాలని కోరుకునే వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిశీలించి మంజూరు చేయాలని తెలిపారు. ఉగాదికి ఇవ్వనున్న ఇళ్ల స్థలాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1 కోటి 45 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, తరువాయి 2లో..

# ఉత్సాహంగా వివేకానంద కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న కళాశాల ఛైర్మన్ తదితరులు

చోడవరం : పట్టణంలోని కొత్తూరు జంక్షన్ సమీంలోని రాంబాబు కళ్యాణమండపంలో వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాలల ఫ్రెషర్సుడే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కళాశాలల ఛైర్మన్ వెంగలి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు వివిధ దేశభక్తి గీతాలు, ఆటపాటలతో అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు స్కిట్లు అలరిం చాయి. అనంతరం ప్రతిభ కనబరచిన విద్యార్థినీ, విద్యార్థులకు గోతిరెడ్డి రాంబాబు చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కిశోర్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నంః రాష్ట్ర ప్రభుత్వ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే ధ్యేయంగా పని చేస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. బుధవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన, ఔత్సాహిక సంస్థ నిర్వహిస్తున్న (సీడాప్)జాబ్ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్ర మాన్ని ప్రారంభించారు. నర్సీ పట్నం నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ, యువకులు అధిక సంఖ్యలో హాజరై తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇటువంటి జాబ్ మేళాను నిర్వహించడం ప్రథమమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు నోటిఫికేషన్లు జారీ చేసి అధిక సంఖ్యలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. డిఆర్‌డిఎ జిల్లా ప్రోగ్రాం అధికారి(జాబ్స్) ధర్మారావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి దీనదయాల్ ఉపాధ్యాయ గ్రామీణ యోజన పథకం, నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నిర్వహిస్తున్న ఉపాధి మేళాకు సుమారు 500కు పైగా నిరుద్యోగ యువతీ యువకులు తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, బిఎస్సి కెమిస్ట్రీ, డిప్లమా తదితర విద్యార్హత ఉన్న వారికి సుమారు రూ.8,500 నుండి రూ.13వేల వరకు జీతభత్యాలను, వాటితో పాటుగా పలు ఇన్సెంటివ్‌లను చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్దిక్ష సంస్థ కోఆర్డినేటర్ శేఖర్ మాట్లాడుతూ విశాఖలో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో పదవ తరగతి ఆపైన చదివే యువతీ యువకులకు వారికి ఆసక్తి గల రంగంలో మూడు నెలల నుండి ఆరు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఆయా కంపెనీలలో ఎంపికైన యువతకు ఉద్యోగ ఉత్తర్వుల పత్రంను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాతవరం ఎస్సైగా రమేష్



నాతవరంః నాతవరం ఎస్సైగా జె.రమేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన ఎస్సై వి.సత్యనారాయణ ఇంటిలిజెన్స్ బ్యూరోకి బదిలీ అయ్యారు. ఈ మేరకు నూతన ఎస్సైగా రమేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినాయక నిమజ్జనంలో జాగ్రత్తలు వహించాలని కోరారు. మద్యం మత్తులో నిమజ్జనంలో పాల్గనే వారు లోతుగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించకుండా లోపలికి వెళ్లిపోతారని వారిని కమిటీ గుర్తించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని చెప్పారు. అలాగే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. లేకపోతే ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అపరాధ రుసం చెల్లించక తప్పదన్నారు. గ్రామాల్లో నిర్వహించే పండుగ సమయంలో కోడిపందాలు, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నాను. ఈసందర్భంగా నాతవరం పిఎసిఎస్ అధ్యక్షుడు కరక రాజు మర్యాద పూర్వకంగా కలిసి ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా పంపా సరోవరంలో గణపతి ప్రతిమల నిమజ్జనోత్సవం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో దేవస్థానం ఉద్యో గుల ఆద్వర్యంలో వినాయ చవితి పురస్కరించుకొని వేంచేసి ఉన్న వరసిద్ది వినాయకని నిమజ్జ నోత్సం భాజా,భజంత్రీలు నడుమ కనుల పండుగగా బుధవారం పంపాసరోవరంలో అత్యంత వైభ వంగా జరిగింది.ఈ కార్యక్ర కమంలో దేవస్థానం సూపరిం టెండెంట్ కోటమర్తి.సతీష్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పొల్నాటి. లక్ష్మీ నారాయణ, దేవస్థానం అధికారులు, సిబ్బంది, పురోహితులు తది తరులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామంలోని పలు వినాయక ప్రతిమల నిమజ్జనోత్సవాలు కూడా పంపాసరోవరంలో వైభవంగా జరిగాయి.

## గజపతినగరంలో భారీ అన్నదానం



గజపతినగరంలో అన్నదానం చేపడుతున్న వేణుగోపాలస్వామి ఆలయ యూత్ కమిటీ సభ్యులు

చోడవరం : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలం లోని గజపతినగరం గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద బుధవారం భారీ అన్నదానం నిర్వహించారు. విఘ్నేశ్వరస్వామి, వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించారు. సాయంత్రం వినాయక అనుపు మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కనిశెట్టి సుబ్బారావు, వేణుగోపాల స్వామి ఆలయం యూత్ సభ్యులు, సుమారు 3 వేల మంది భక్తులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల కోసం 14వేల దరఖాస్తులు

మాకవరపాలెంః మండలంలోని 25 పంచాయతీల నుంచి ఇంటి స్థలాల కోసం 14 వేల మంది దరఖాస్తులు అందజేసినట్టు తహశీల్దార్ రాణిఅమ్మాజి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తమ కార్యాలయంలో సిబ్బంది ద్వారా దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నట్లు చెప్పారు. సమగ్ర విచారణ అనంతరం అర్హులందరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

## చురుగ్గా పారిశుద్య పనులు

కోటవురట్లః మండలంలో ప్రత్యేక పారిశుద్య పనులు చురుగ్గా జరుగుతున్నాయి. వ్యాధుల ప్రబలే కాలం కావడంతో పారిశుద్యం నిర్మూలించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కార్యదర్శులు ఎక్కడ సమస్య ఉన్నా వెనువెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పారిశుద్యం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. మండలంలో కైలాసపట్నం, బలిరెడ్డిపాలెం, సుంకపూర్ గ్రామాల్లో పారిశుద్య పనులు నిర్వహించారు. కాలువల్లో పూడికలు తీయించి పిచ్చి మొక్కలను తొలగించారు. మురికి గుంతల్లో బ్లీచింగ్ చల్లించి పారిశుద్యంపై స్థానికులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సువర్ణరాజు మాట్లాడుతూ మండలంలో 24 గ్రామ పంచాయతీల్లో పారిశుద్యం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. వీధులను శుభ్రంగా ఉంచాలని, ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని స్థానికులకు సూచించారు.

## మున్సిపాలిటీలో పన్నుల భారంపై నివేదిక కోరిన ప్రభుత్వం

నర్సీపట్నంః నర్సీపట్నం మున్సిపాలిటీలో పెంచిన పన్నుల భారంపై నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ తెలిపారు. బుధవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. స్టేట్ మున్సిపల్ కమిషనర్ నుంచి రీజనల్ డైరెక్టర్‌కు ఆదేశాలు అందాయన్నారు. జిల్లాలో నర్సీపట్నం, యలమంచిలి మున్సిపాలిటీలు ఒకేసారి ఏర్పాటయ్యాయని, కానీ యలమంచిలి మున్సిపాలిటీలో నివాసాలకు రూ.10లు ఉంటే నర్సీపట్నం నివాసాలకు రూ.15 ఉందని, షాపింగ్ మాల్స్‌కు యలమంచిలి మున్సిపాలిటీలో రూ.15 ఉంటే నర్సీపట్నం మున్సిపాలిటీలో రూ.53లు వేశారని, చదరపు గజం విస్తీర్ణంలోనే ఇంత భారీ తేడాతో ప్రజలపై పన్నులు పెంచడం సరైంది కాదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మున్సిపాలిటీలో ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా తాను కృషి చేస్తున్నానన్నారు. దీంతో ప్రభుత్వం 2014-2015 సంవత్సరంలో పెరిగిన మున్సిపల్ పన్నులపై నివేదిక కోరిందని, ఈ నివేదిక అనంతరం పన్నుల తగ్గింపు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమలో నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి మున్సిపల్ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు తమరాన అప్పలనాయుడు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## దోమల మందు పిచికారీ ముమ్మరం

రావికమతంః మండల కేంద్రం రావికమతంలో దోమల మందును పిచికిరీ చేశారు. ఆ గ్రామంలో ఎక్కడికక్కడ మురుగు పేరుకుపోయి ఉంది. కాలువల్లోనూ పూడిక పేరుకుపోయి ఉండటంతో దోమలు పెరిగిపోయాయి. ఇటీవల గ్రామంలో పలువురికి జ్వరాలు ప్రబలడంతో కార్యదర్శి సత్యారావు స్పందించి మురుగు గుంతలు, కాలువల్లో దోమల మందును పిచికారీ చేయించారు. మూడు రోజుల పాటు గ్రామంలో ఈ మందును పిచికారీ చేస్తామని తెలిపారు.

## 13 నుంచి ధ్యానోత్సవం

కోటవురట్లః శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో ధ్యానోత్సవాన్ని నిర్వహిస్తారని మిషన్ సభ్యులు తెలిపారు. 3 రోజుల పాటు జరిగే ధ్యానోత్సవంలో పాల్గనాలని కోరారు. ధ్యానం నేర్చుకోవాలనుకునేవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నర్సీపట్నం వాకర్స్ క్లబ్, ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జాతీయ స్థాయిలో ధ్యాన నిష్ణాతులు ఉచితంగా ధ్యానం చేర్పుతారని తెలిపారు. 14 ఏళ్లు నిండిన వారంతా ధ్యానోత్సవానికి హాజరు కావాలని కోరారు.

## యుఎన్‌డిపి ప్రాజెక్టులో స్వల్పకాల వ్యవధి పోస్టుకు దరఖాస్తులు

### జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన

విశాఖపట్నం : యుఎన్‌డిపి ప్రాజెక్టులో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరు తున్నట్లు జివియంసి కమిషనర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు ఎన్విరాన్‌మెంట్ డిజాస్టర్ మేనేజిమెంట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లోఉత్తీర్ణులై జివియంసి యుఎన్‌డిపి ప్రాజెక్టు నందు అనుభవం కలిగిన వారు అర్హులుగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబరు 20వ తేదీలోగా జివియంసిడిఎమ్ ఏజి మెయిల్ కు దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

## అయోధ్య విచారణను ప్రత్యక్ష ప్రసారం చేయాలి

ఈ నెల 16న విచారించనుంది. ఆర్ఎస్ఎస్ కార్యకర్త కె.ఎన్ గోవిందాచార్య తరపున మాజీ అదనపు సొలిసిటర్ జనరల్ వికాస్ సింగ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. కాగా, అయోధ్యలోని రామ జన్మభూమి వివాద పరిష్కారానికి సుప్రీం కోర్టు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని మధ్యవర్తిత్వం వహించేందుకు నియమించింది. ఆ కమిటీ పరిష్కార మార్గాలను సూచించడంలో విఫలమవడంతో సుప్రీం కోర్టే రోజువారీ విచారణను చేపడతానని ప్రకటించింది. ఇందుకోసం జస్టిస్ ఎస్ఎ బోబ్డే, డివై చంద్రచూడ్, అశోక్ భూషణ్, ఎస్ఎ అబ్దుల్ నజీర్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది.

## పనిపట్ల అంకితభావం గొప్పది

'ప్రభుత్వానికి విలువైన నిధి, కష్టపడి పనిచేసే స్వభావం ఉన్న వ్యక్తి, పని పట్ల ఉండే అంకితభావం గొప్పదని, సీనియర్ పౌర సేవకుడిగా ఆదర్శప్రాయమైన వ ృత్తిని నిర్వహించారని' అభినందిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో కొనియాడింది. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని 'తాను ఢిల్లీకి వచ్చిన కొత్తలో న ృపేంద్ర ఓ గైడ్‌లా వ్యవరించారని, భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకున్న గొప్ప అధికారని, పలు సమస్యలను తన నైపుణ్యంతో పరిష్కరించారని' కార్యక్రమం అనంతరం మోదీ ట్విటర్‌లో పేర్కొన్నారు. మోదీ ట్వీట్‌పై స్పందించిన న ృపేంద్ర.. 'నూతన భారతదేశ నిర్మాణంలో పనిచేసే అవకాశం లభించిందని భావించినట్టు' తెలిపారు.

న ృపేంద్ర మిశ్ర 1967 బ్యాచ్ ఉత్తర ప్రదేశ్ కేడర్‌కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్. ఆయన టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌గా, టెలికాం సెక్రటరీ ఆఫ్ ఇండియా, ఎరువుల శాఖకు కార్యదర్శిగా సేవలు అందించారు. 2014లో ?ప్రధాని మోదీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శిగా చేరడంతో ఆయనకు కేబినెట్ ర్యాంక్ లభించింది. ఆయన టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్)లో పని చేస్తూ పలు నిబంధనలను సవరించారు. అనంతరం 2009లో ట్రాయ్ ఛైర్మన్‌గా వైదొలిగారు. కాగా ఆయన పదవీ విరమణ పొందినప్పటికీ జూన్ 11న నరేంద్ర మోదీ సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయం సాధించడంతో రెండవసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.

## వరద సాయం

ఈ నిధుల్లో రూ. 7,21,75,000 తూర్పు గోదావరి జిల్లాకు కేటాయించగా.. రూ. 2,87,45,000 పశ్చిమ గోదావరి జిల్లాకు కేటాయించింది. వరద బాధితులను తక్షణమే ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్లు ఇచ్చిన సిఫారసుల మేరకు ఈ నిధులను విడుదల చేసింది. వరదల కారణాంగా నష్టపోయిన బాధితులను గుర్తించి వారికి సాయం అందజేయాలని, నిబంధనలకు అనుగుణంగా ఈ సాయం అందుకునే లబ్ధిదారుల పూర్తి వివరాలు సేకరించి.. ప్రభుత్వానికి పంపాలని ఉభయ గోదావరి జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతుల కల్పన

పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఏ శాఖ పరీక్షలు పెట్టాలన్నా జనవరిలోనే నిర్వహించాలని సీఎం సూచించారు. పర్యావరణం, వాతావరణ మార్పులు, రహదారి భద్రతపై పాఠ్యాంశాలు చేర్చాలన్నారు. వచ్చే ఏడాది నుంచి పుస్తకాలు, యూనిఫామ్స్, షు, స్కూలు బ్యాగ్ వంటివన్నీ పాఠశాల ప్రారంభమైన మొదటి రోజే అందించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సీఎం అధికారులను ఆదేశించారు.

***అన్నీ పరిశీలించాకే ప్రైవేటు కాలేజీలకు అనుమతి***

ప్రైవేటు కాలేజీలకు అనుమతి ఇవ్వడం లేదన్నది పూర్తిగా అవాస్తవం అన్నారు సీఎం జగన్. అయితే సరైన మౌలిక సదుపాయాలు ఉన్నాయా.. లేవా అన్నది పరిశీలించాకే అనుమతులు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఇంత పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నప్పుడు ప్రైవేటు కాలేజీలు, స్కూళ్లల్లో కూడా సరైన సదుపాయాలు ఉండాలని సీఎం ఆదేశించారు. కనీస ప్రమాణాలు, వసతులు లేకుండా ఏ విద్యా సంస్థ అయినా ఉండటం సరి కాదన్నారు. మధ్యాహ్న భోజనంలో ఇస్తోన్న కోడిగుడ్ల గురించి గతంలో బాగా నెగటీవ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందని.. అందుకే తమ ప్రభుత్వం వచ్చాక గుడ్ల పంపిణీని వికేంద్రీకరించామని సీఎం తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన గుడ్లు అందేలా ఇంకా ఎలాంటి విధానాలు అనుసరించాలన్న దానిపై మరిన్ని ఆలోచనలు చేయాలని సీఎం అధికారులకు సూచించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు

కలిగిస్తే సహించేది లేదన్నారు. గత ప్రభుత్వం ఏడు రాజకీయ హత్యలు జరిగితే అందులో ఆరు పల్నాడులోనే జరిగాయి. అక్రమ మైనింగ్ జరిందని ఫిర్యాదు చేస్తే.. ఫిర్యాదుదారులపైనే కేసులు పెట్టి హింసించారు. కే టాక్స్ పేరుతో కోడెల అతని బిడ్డలు ప్రజలను దోచుకుతిన్నారు. డబ్బులు ఇవ్వకపోతే కేసులు పెట్టి బెదిరించారు. అవన్నీ మరుగున పడవేయడానికేన టీడీపీ నేతలు చలో ఆత్మకూరు పేరుతో నాటకాలు ఆడుతున్నారు. పల్నాడులో నిజమైన బాధితులు ఉంటే పోలీసులపై వారి ఇళ్లకు తీసుకువెళ్తారు. అంతే కానీ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం' అని మంత్రి సుచరిత హెచ్చరించారు.

## నిమజ్జనంలో అపశృతి

ప్రాణాలతో బయటపడ్డాడు. వరద ప్రవాహానికి కొట్టుకుపోతూ చావుతో పోరాడుతున్న యువకుడిని ఎన్‌డీఆర్ఎఫ్ సభ్యుడు నరేష్ సోనియా రెస్క్యూ చేసి కాపాడారు. ప్రాణాలతో బయటపడ్డ వ్యక్తి గుంటూరు జిల్లా తెనాలికి చెందిన పొన్నూరు సుధాకర్‌గా గుర్తించారు. కాగా, ప్రాణాలకు తెగించి యువకుడిని కాపాడిన ఎన్‌డీఆర్ఎఫ్ బ ృందాన్ని సందర్శకులు అభినందనలతో ముంచెత్తుతున్నారు. రెస్క్యూ చేసి యువకుడిని కాపాడిన నరేష్‌పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో బ్యారేజ్ వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## అధికార యంత్రాంగం తీరు ఇంకా మెరుగుపడాలి

ఇప్పటి వరకు 1 కోటి 26 లక్షల మంది వివరాలను పరిశీలించడమైనదని, దాదాపు 23 లక్షల మంది అర్హులు వుంటారని తెలిపారు. జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని సెప్టెంబర్ నెలాఖరు వరకు లబ్ధిదారుల జాబితాను, పంపిణీకి అవసరమైన భూమి లభ్యతను ఖరారు చేయాలని తెలిపారు.

సొంత ఆటో డ్రైవర్లు, సొంత టాక్సీ డ్రైవర్లకు ప్రభుత్వం రూ. 10,000 ఆర్థిక సహాయం అందించనున్నదని, అందుకోసం ఈ నెల 14 నుంచి 25వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా మీ సేవ ద్వారా లేదా ప్రత్యక్షంగా గ్రామ, వార్డు వాలంటీర్లు సహాయంతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

అక్టోబర్ 15వ తేదీన వైఎస్ఆర్ రైతు భరోసా కార్యక్రమం కింద రైతులకు అందించనున్న ఆర్థిక సహాయానికై అర్హులైన రైతుల జాబితాను రూపొందించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత తక్కువ ధరకు, పారదర్శక విధానంలో, ఇసుకను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్, జాయింట్ కలెక్టర్ ఎల్. శివశంకర్, జెసి-2 సూర్యకళ, డిఆర్‌ఓ శ్రీదేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులుచేసి 'ఛలో ఆత్మకూరు' అంటే ఎలా?

### వైకాపా పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి

అమరావతి : అవినీతిలో కూరుకుపోయిన పచ్చ నేతల్ని కాపాడుకునేందుకు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు తెగ ఉబలాటపడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి అన్నారు. ఎన్నికల ముందు చేయాల్సిన 'అతి'ని ఇప్పుడే మొదలు పెట్టారని ట్విటర్ వేదికగా విమర్శలు చేశారు. 'యరపతినేని, కోడెల, దూడలను రక్షించుకునేందుకే ఈ డ్రామా అంతా. పల్నాడులో ఉద్రిక్త పరిస్థితులున్నాయని రచ్చ చేసి కొత్త పరిశ్రమలు రాకుండా చంద్రబాబు దొంగల ముఠా కుట్రలు మొదలు పెట్టింది. పల్నాడులో ఐదేళ్లు రౌడీయిజం రాజ్యమేలింది. ఇప్పుడక్కడ ప్రశాంతత నెలకొనడం బాబుకు ఇష్టం లేదని అర్థమవుతోంది'అని పేర్కొన్నారు. 'నిద్ర పట్టనోడు ఇంకా తెల్లారలేదని ఆకాశం వైపు రాళ్లు విసిరిన చందంగా చంద్రబాబు, ఆయన ఎంగిలి మెతుకులు తినే బానిసలు, ఎల్లో మీడియా వ్యవహారం ఉంది. ఎలక్షన్లకు 3 నెలల ముందు చేయాల్సిన 'అతి'నంతా ఇప్పుడే మొదలు పెట్టారు. చంద్రబాబు చిత్తు చిత్తుగా ఓడిపోయి 100 రోజులే అయింది'అని ట్వీట్ చేశారు. 'ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి ఇన్ని కుట్రలా? జూనియర్ ఆర్టిస్టులతో వరద బాధితుల వేషాలు. పల్నాడు వేధింపుల పేరుతో శిబిరాలు, నాణ్యమైన బియ్యం పైనా ఏడుపులు. వలంటీర్లకు పెళ్లిళ్లు కావని శాపాలు. ఐదేళ్లు ఎలా తట్టుకుంటారు చంద్రబాబు, లోకేష్..' అని విజయసాయిరెడ్డి అన్నారు. 'దొంగే దొంగని గోల పెట్టడంలా ఉంటాయి చంద్రబాబు వేషాలు. ఐదేళ్లూ అలాగే చేశాడు. అందుకే ప్రజలు గూబ గుయ్ మనిపించి బయటకు విసిరేశారు.

# గీతం ఎమ్మెస్సీ నర్సింగ్ కోర్సులో ప్రవేశాలు

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నిర్వహిస్తున్న ఎమ్మెస్సీ నర్సింగ్ ప్రాక్టీషనర్ ఇన్ క్రిటికల్ కేర్ కోర్సులో 2019-20 సంవత్సరానికి గాను ప్రవేశాలకు ఈ ఏడాది దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కనకలక్ష్మి తెలిపారు.

ఈ ఎమ్మెస్సీ కోర్సులో ప్రవేశం పొందగోరేవారు బిఎస్సీ నర్సింగ్ 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, ఏడాది వృత్తి అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఎమ్మెస్సీ నర్సింగ్‌లో ప్రవేశం పొందిన వారికి నెలకు 10 వేల రూపాయల ఉపకారవేతనం ఉంటుందన్నారు. విద్యార్థులు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ఞఞఞ.స్త్రఱ్ఖఎ.వఎబ ద్వారా దరఖాస్తులును డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ కార్యాలయానికి అందే విధంగా పంపాల్సి ఉంటుందని తెలిపారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్లు 0891-2727236, 7331136730 లో సంప్రదించాల్సిందిగా సూచించారు.

# జీతాలు చెల్లించాలంటూ ఫ్యాక్టరీ కార్మికుల ధర్నా



చోడవరం: గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించాలంటూ ఫ్యాక్టరీ ఆవరణలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంఞవ గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాయి సూరిబాబు, శరగడం రామునాయుడు మాట్లాడుతూ ఏళ్ల తరబడి చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నామని, ఇస్తున్న కొద్దిపాటి జీతం సకాలంలో ఇవ్వక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా మేనేజ్‌మెంట్ మొండి వైఖరి విడనాడి వెంటనే జీతాలు ఇవ్వాలని, అలాగే బొనస్, ఎక్సుగ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీలో అన్నదానం:-గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఫ్యాక్టరీ ఆవరణలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద బుధవారం అన్నదానం నిర్వహించారు. ఫ్యాక్టరీ అధికారులు, యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హిందీ పరీక్షలకు హాల్ టిక్కెట్లు పంపిణీ

భీమునిపట్నం: ఈనెల 14, 15న జరగబోయే హిందీ పరీక్షలకు హాల్ టిక్కెట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ కృష్ణా రావు తెలిపారు. ఆదర్శ హిందీ ప్రేమీ మండలి కార్యాలయంలో హాల్ టిక్కెట్లు ఉదయం 9 నుండి 11 వరకూ మరియు మద్యాహ్నం 3 నుంచి 6 వరకూ పంపిణీ జరుగు తుందని అన్నారు. పరీక్షలు రాయబోయే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పరీక్షలు ఈనెల 14, 15 తేదీలలో స్థానిక పండిట్ నెహ్రూ ఉన్నత పాఠశాలలో దత్తి ఈశ్వర్రావు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కృష్ణా రావు తెలిపారు.

# 4వ వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు

- జిసిసి లే అవుట్‌లో డ్రెయిన్స్ ఏర్పాటుకు చర్యలు
- యుజిడి, సివరేజి లేకుంటే ఎలా
- ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలి
- పరిసరాల పరిశుభ్రత ద్వారా ఆరోగ్యంగా జీవించండి
- జివిఎంసి కమిషనర్ డా.జిసృజన



విశాఖ సిటీ: ఒకటవజోన్ 4వ వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. క్షేత్రపర్యటన సందర్భంగా బుధవారం జి.సి.సి లే అవుట్ ప్రాంతంలో గెడ్డల సమస్యను పరిశీలించారు. మురుగు ప్రవహించడానికి ఆటంకంగా ఉన్నందున సర్వే నిర్వహించి కాలువ గట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యుజిడి, సివరేజి లేకుండా ఎలా అని ప్రశ్నించారు. ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం బక్కన్నపాలెం రోడ్‌లో రోడ్లపై నీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాప్తికి ఆస్కార మున్నందున నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికులు వార్డులోని మురుగు కాల్వల సమస్యలు, దోమల వ్యాప్తి, పార్కు ఏర్పాటు గురించి వివరించగా పరిశీలించి పరిష్కరిస్తామని హామినిచ్చారు. పర్యటనలో జోనల్ కమిషనర్ బి.రాము, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్.జయరాం, ఏసిపి హరిదాసు, ఏ.ఇ భరణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు తగవు




భీమునిపట్నం: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుదవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ దళితుల పై వైకాపా నాయకుల దాడులు తగదని, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులకే 500లకు పైగా దాడులు జరిగాయన్నారు. దాడులు చేసిన ఘనత వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలకే చెల్లినట్లు చెప్పారు . టీడీపీ పార్టీ కి ఓట్లు వేసినవారిని హత్యలు చేయడం, కొందరిని ఊరునుండి వెలివేయడం తదితర దాడులు పెరిగిపోయాయని అన్నారు. టీడీపీ నాయకులు ఆత్మకూరు వెలితే వారిని రానీయకుండా అడ్డుకోవడం చాలా ధారుణమని అన్నారు. ఇది ప్రజాస్వామ్య రాజ్యమా లేక బ్రిటిష్ రాజ్యమా అని తెలిపారు. ఇంకా ఇలాంటి పాలన జరిగితే రాబోయే కాలంలో భారీ మూల్యం చెల్లించక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, కాసరపు ఎల్లాజి, చురకల రమణ, కనకల అప్పలనాయుడు, అప్పికొండ నూకరాజు, వాసుపల్లి వంశీ, కె.ఎస్.ఆర్ క్ృష్ణారావు, మాష్టర్, దాసరి వెంకటేష్, జి పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# చింతమనేనికి ఈ నెల 25 వరకూ రిమాండ్

ఏలూరు: దళితులను దూషించి.. దౌర్జన్యం చేసిన కేసులో అరెస్ట్ అయిన మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు న్యాయస్థానం ఈ నెల 25 వరకూ రిమాండ్ విధించింది. అంతకు ముందు ఆయనకు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. పోలీసులు అనంతరం చింతమనేనిని ఏలూరు ఎక్సైజ్ కోర్టులో హాజరు పరిచారు.

న్యాయమూర్తి ఈ నెల 25 వరకూ చింతమనేనికి రిమాండ్ విధించారు. గత 12 రోజులుగా అజ్ఞాతంలో ఉన్న ఆయన బుధవారం ఉదయం దుగ్గిరాలలోని తన నివాసానికి రావడంతో పోలీసులు అరెస్ట్ చేశారు. పినకడిమి గ్రామానికి చెందిన దళిత యువకులపై దాడి ఘటనలో చింతమనేనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఇదే కాకుండా పలు అక్రమాలు, దౌర్జన్యాలకు సంబంధించి పది కేసులు నమోదు చేశారు.

# తక్షణమే అన్నా క్యాంటీన్లు తెరవాలి



విశాఖపట్నం: 21వార్డ్ మహారాణిపేట, సాలిపేట ఏరియాలో బుధవారం మధ్యాహ్నం కింగ్ జార్జ్ హాస్పిటల్ పక్కన ఉన్న అన్నా క్యాంటీన్ నందు రూ.5/- లకే సుమారుగా 510మందికి పైగా భోజనాలు ఏర్పాటు చేయటం జరిగింది.

ఇది 27వ రోజు కొనసాగించిటం జరిగింది. నూతన ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం ఆగస్టు నెల ఒకటవ తేది నుండి అన్నా క్యాంటీన్ లో భోజనాలు నిలిపివేశారు. తక్షణమే అన్నా క్యాంటీన్లు తెరిచి పేదవారి కడుపుకోత తీర్చాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. మరల అన్నా క్యాంటీన్ తెరిచేంత వరకు తన సొంత నిధులతో ప్రతీ పేదవాని ఆకలి తీర్చేందుకు రూ.5/- లకే మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేస్తానని మరియు రోజురోజుకి తినేవారి సంఖ్య పెరిగిన కొద్దీ వారిని చూసి ఎంతో సంతోషంగా ఉందని విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు, పేదల పాలిట పెన్నిధి వాసుపల్లి గణేష్ కుమార్ తెలియజేసారు.


## పత్రికా ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పెందుర్తి మండలం, సింహాచలం గ్రామం, శ్రీనివాస్ నగర్, డోర్ నెం: 20-145/ఎ నందు గల షిరిడీసాయి విద్యావిహార్ ( ఇంగ్లీష్ మీడియం) స్కూల్ అను పేరుగల విద్యాసంస్థను ఈ విద్యా సంవత్సరము అనగా 2019-20 నుండి మినర్వా స్కూలుగా పేరు మార్పు అనుమతి కొరకు విద్యాశాఖ అధికారులకు అభ్యర్థించియున్నాము. కావున పత్రికా ముఖంగా తెలియజేయుచున్నాము. సదరు మార్పును యావన్మంది గమనించ వలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
యాజమాన్యం,
షిరిడీసాయి విద్యాసంస్థ (ఇంగ్లీష్‌మీడియం) స్కూలు
శ్రీనివాసనగర్,
సింహాచలం.


# ప్రతీ ఒక్కరూ వివేకానంద స్ఫూర్తిని పొందాలి




విశాఖపట్నం: స్వామి వివేకానంద చికాగో నగరంలో విశ్వమత మహాసభ నుద్దేశించి ప్రసంగించి 125 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా విశాఖపట్నం రామకృష్ణ మిషన్ ఆశ్రమం కాలేజీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో 153 కళాశాలల నుంచి 5846 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 21మంది విజేతలుగా నిలిచారు. బహుమతి ప్రదానోత్సవ సభలో ముఖ్య అతిధిగా బి.సత్యనారాయణ (ఐ.ఆర్.ఎస్. అడిషనల్ ఇన్‌కమ్‌టాక్స్ కమీషనర్, విశాఖపట్నం) మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం ప్రతి రోజూ అలవాటు చేసుకోవాలని, నిత్య విద్యార్థిగా ఉండాలని, కొత్త విషయాలు తెలుసుకోవాలని జిజ్ఞ, తృష్ణ కలిగి ఉండాలని, స్వామి వివేకానంద 1893 ప్రపంచ మహాసభలో భారతదేశ ఆత్మ గౌరవాన్ని, ఔనత్యాన్ని చాటి చెప్పారని అన్నారు. నేను ఈరోజు మీ ముందుకు వచ్చి నిలబడి మాట్లాడుతున్నానంటే స్వామి వివేకానంద రాసిన అమృత వాక్కులు పుస్తకమేనని ఆ పుస్తకం ద్వారా నేను స్ఫూర్తిని పొందానని ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద పుస్తకాలు చదివి ప్రేరణ పొంది మంచి విద్యావంతులై వారి వారి కలలను నెరవేర్చు కోవాలని అన్నారు. ప్రత్యేక అతిధిగా విచ్చేసిన డా. పి.వి.సుధాకర్, ప్రిన్సిపల్ ఆంధ్రా మెడికల్ కాలేజ్, మాట్లాడుతూ స్వామి వివేకానందుని జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని వారి నుండి మనం ప్రేరణ పొందాలని అన్నారు. ప్రధాన వక్తగా డాక్టర్ కె.నరసింహారెడ్డి గారు రీడర్ వేద సంస్కృతి కాలేజ్, నెల్లూరు మాట్లాడుతూ పట్టుదలగా చేస్తేనే విజయమని, గమ్యం చేరేవరకు పోరాడండి తప్పకుండా విజయం మీ వెంటే ఉంటుందని అన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రసంగాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వ్యక్తిత్వ నిర్మాణం, జాతీయ సమైక్యతపై విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమానికి స్వామి రామకృష్ణ ఆశ్రమం కార్యదర్శి ఆత్మ విదానంద మహరాజ్ అధ్యక్షత వహించారు. స్వామి గుణేశానంద మహరాజ్ వందన సమర్పణ చేసారు.

## గంజాయి సాగును నివారిద్దాం
# యువతకు మత్తుకు దూరం చేద్దాం



అరకులోయ: అరకులోయ పట్టణంలో ఆయా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో విశాఖపట్నం ఎక్సైజ్ శాఖ డిప్యూటీ పోలిస్ కమిషనర్ పి.శ్రీనివాస్ రావు,మరియు అసిస్టెంటు కమిషనర్ ఎమ్.భాస్కర్ రావు వారి ఆదేశాల మెరకు విశాఖపట్నం ఏన్ఫోర్స్‌మెంట్ అధికారులు బారి ర్యాలీ నిర్వహించారు.అరకులోయ నాలుగు కూడలి రోడ్డు నుండి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో భారి ర్యాలి నినాదాలు చేస్తూ, ఈ సందర్భంగా అరకులోయ తహశీల్దార్ శ్యాంబాబు మాట్లాడుతు మన్యంలో గల చదువుకున్న విద్యార్థులు డబ్బుకోసం ఆశ పడి జల్సాల కోసం గంజాయి రవాణ చేస్తున్నారు.ఈ గంజాయి రవాణలో ఎక్కువ మంది ఆయా కాలేజీల ఇంజినీరింగు,డిగ్రీ విద్యార్థులు పాల్గొంటూ రాత్రి పూట తమ బ్యాగుల్లో గంజాయి పెట్టి రవాణ చేస్తూ పట్టుబడిన రోజులెన్నో ఉన్నాయని,విద్యార్థులే ద్విచక్రవాహనంలో ఇద్దరు ముగ్గురు కలసి ఏదోక చిన్న,చిన్న బ్యాగులో పట్టుకెళ్తున్నరని అన్నారు.అలాగే ర్యాలీలో పాల్గొన్నా విద్యార్థులకు ఆయన అన్నారు,మీకు ఎటువంటి సమాచారం వచ్చిన గంజాయి రవాణ గురించి తెలిసిన ఎక్స్ సైజ్ డిపార్ట్ మెంటుకు కాని మాకు కాని తెలియజేస్తే తప్ప కుండ చర్యలు తీసుకోని నిర్మూలిస్తామని అన్నారు.శ్రీకాకుళంలో పట్టుబడిన గంజాయి కోసం కుడా మేమెల్లి సమాదానం చెప్పల్సిన పరిస్థితి అన్నారు.అలాగే విశాఖ ఎన్ ఫోర్స్ మెంట్ సి.ఐ అనురాధ మాట్లాడుతూ పాడేరు సబ్ కలెక్టర్ ఆదేశాలు మెరకు ఈ రోజు ఏజెన్సీ 11 మండలాల్లో ఒకేసారి ర్యాలీ జరుగుతుంది ఈ రోజు అరకు, డుంబ్రిగుడ, హుకుంపేట మండలాలు మేము కండక్ట్ చేస్తున్నాం అన్నారు.ముఖ్యంగా యువత,డిగ్రీ,ఇంజనీరింగు విద్యార్థులు గంజాయి దళారులు వారిచ్చే కూలి పైసలకు కక్కుర్తి పడి ఈ గంజాయి రవాణకి సహకరించి తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ ర్యాలీలో ప్రభుత్వం ఎన్నో పంటలకు ప్రోత్సహం అందిస్తుండగా మనుషుల మత్తుకు బానిస చేసి మరణానికి దారితీసే గంజాయిని ఎందుకు పండిస్తారు.చట్ట వ్యతిరేకమైన గంజాయి సాగు మానుకొని ప్రత్యామ్నాయ పంటలైన రాజ్మ,పసుపు, పిప్పల్లు వంటి పంటలను పండిద్దాం,గౌరవంగా జీవిద్దాం అని,అలాగే మీ భూమి గంజాయి సాగుకు లీజుకిచ్చిన మీ స్థలాన్ని గంజాయి నిల్వకు వినియోగించిన మీ వాహనాన్ని గంజాయి రవాణకు సమకూర్చిన మీ డబ్బు గంజాయి నేరములలో ఉపయోగించిన గంజాయి విత్తనాలు, ఎరువులు సరపర చేసిన మిమ్మల్ని ఎన్.డి.పి.ఎస్ చట్టం నేరస్తులుగా పరిగణించి చట్టం కఠిన శిక్ష విదిస్తుంది.అలాగే మీరు గంజాయి కేసులో చిక్కి జైలుకు వెళితే మీ కుటుంబం వీధిన పడుతుంది.అందుకే దళారీల దోపిడీని అరికట్టుద్దాం గంజాయి సాగును మానుకుందం అని విద్యార్థులు నినాదాలు పలికారు.ఈ కార్యక్రమంలో విశాఖ ఏన్ఫోర్స్‌మెంట్ ఎస్.ఐ నమ్రుత,అరకు ఎక్స్ సైజ్ ఎస్.ఐ జ్ఞానేశ్వరి, అరకులోయ ఏటిడబ్ల్యు మల్లిఖార్జునరావు అరకులోయ జూనియర్ కాలేజీ హాస్టల్ వెల్ఫేర్ అధికారి బి.వైకుంఠరావు,డుంబ్రిగుడ జూనియర్ కాలేజీ హాస్టల్ వెల్ఫేర్ అధికారి రాజారావు, రవ్వలగుడ ప్రధానోపాధ్యాయులు కెందు, తదితరులు మరియు మండలంలో గల ఆయా పాఠశాల గురుకులం, వ్యాయామ, ఏకలవ్య, సి.ఎచ్,రవ్వల బాయ్స్ స్కూలు దండకారణ్య కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంపై అవగాహన సదస్సు



భీమునిపట్నం: ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పదకం ఆద్వర్యం లో పోషణ అబియాన్ బాగంగా బుదవారం అంగన్వాడీ కార్యకర్తలచే పౌష్టికాహారం పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసి వివిధ ఆహారపదార్థాలలో ఉన్న పోషక విలువల గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఇందులో పాల్గొన్న విద్యార్థులు వివిధ పోషక విలువలు కలిగిన ఆహారపదర్దాలను చార్ట్‌ల రూపంలో ప్రదర్సించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ గ్లోరీ దయాకుమారి,ఎన్. ఎస్.ఎస్ ఆఫీసర్ డాక్టర్ నాగలక్ష్మమ్మ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# 16వ తేదీ వరకు కార్మికులు బోనస్ అప్లికేషన్ ఇవ్వవచ్చు

భీమునిపట్నం: చిట్టివలస జ్యూట్ మిల్‌లో నాలుగు కార్మిక సంఘాలు నాయకులు మాట్లాడుతూ కార్మికులు బోనస్ అప్లికేషన్ తీసుకున్న వారందరు ఈనెల 16వ తేదీ వరకు తీసుకుంటామని, కాబట్టి ఏ ఒక్క కార్మికుడు కంగారు పడక్కర లేదు అని తెలిపారు. ఈ రెండు రోజుల్లో అప్లికేషన్ తీసుకున్నవారు. మారు పేర్లు ఉన్న కార్మికులు మారు పేర్లు అని చెప్పాలి. వారు కూడా కంగారు పడక్కర్లేదు 17.వ తేదీ వరకు అప్లికేషన్ వెరిఫికేషన్ చేసి ఎవరి అకౌంట్ లో వాళ్ళకి బోనస్ డబ్బులు పడతాయని. ఇప్పటికీ సుమారుగా 500కి పైగా అప్లికేషన్స్ తీసుకున్నామని కార్మిక సంఘాలు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీరు వెంకటరెడ్డి,చిల్ల వెంకటరమణ, మునకాల ఆదినారాయణ, కొండపు ఈశ్వరరావు, నరవ రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య వినోబాభావే జయంతి

భీమునిపట్నం: రాయిప్పాలెం జీవిఎంసి ప్రాదమిక పాటశాల లో ఆచార్య వినోబాభావే జయంతి పాటశాల ప్రదానోపాద్యుడు రెడ్డిపల్లి. అప్పలరాజు ఆద్వర్యంలో గణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ముగిసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు



చోడవరం: జిల్లాలో మరో కాణిపాకంగా విరాజిల్లుతున్న చోడవరం స్వయంభూ విఘ్నేశ్వరస్వామి వారి ఆలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఉత్సాహంగా ముగిశాయి. ముగింపురోజు సందర్భంగా కార్యసిద్ధి విఘ్నేశ్వరస్వామిని విశేష అలంకరణ భక్తులను భక్తిపారవశ్యులను చేసింది. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా స్వామి వారి ప్రత్యేక అలంకరణలో దర్శనం కోసం అధిక సంఖ్య లో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ దంపతులు, ఎమ్మెల్యే సోదరులు పప్పల జయదేవ్, వెంకటరమణ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఈవో యస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, శ్రీ బాలగణపతి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

***29 వేలు పలికిన గణేష్ లడ్డూ:***

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి నిర్వహించిన లడ్డు పాటను చోడవరం పట్టణానికి చెందిన భక్తులు అడపా శ్రీను, వడ్డాది నరసింహం పంతులు 29 వేల రూపాయలకు పాడారు. అనంతరం స్వామి వారి లడ్డూ ప్రసాదంను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బిర్లంగి,ఎస్.వి.మధు, ఉప్పల బాబు,అర్చకులు కొడమంచిలి చలపతిరావు, మహేష్, సకలా సూరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

***అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:***

ఉత్సవాల ముగింపోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. సినీ నటుడు,ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ ఎక్సుట్రా జబర్దస్త్ ఫేమ్ శాంతి కుమార్, స్థానిక కళాకారులు బి.నా, క్రిష్ణ ప్రసాద్ తన మిమిక్రీ, స్కిట్లు, డాన్సు, పాటలతో అలరించగా, ప్రముఖ గాయని కిరణ్మయి, ఎమ్మెల్యే సోదరుడు పప్పల వెంకటరమణ తదితరులు తమ గానంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



# విజయభాను సంపాదకీయం

## ప్రయోగాల బాటలో..

చంద్రయాన్ -2 ప్రయోగం చిట్టచివరి ఘట్టం వరకు విజయవంతంగా సాగి, ల్యాండర్ చంద్రు డిపై పదిలంగా దిగే దశలో మాత్రం నియంత్రణ కోల్పోవడం వల్ల నిరుత్సాహపడవలసిందేమీ లేదు. ఈ మొత్తం కార్యక్రమాన్ని అకుంఠిత దీక్షతో సాగించిన ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు చంద్రయాన్-2 ద్వారా, మన రోవర్‌ను చంద్రుడి పదిలంగా దించి అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన నిలబెట్టాలని భావించారు. కానీ అంతిమ ఘట్టంలో ఎదురైన వైఫల్యం వారిని కల తపరుచడంలో ఆశ్చర్యమేమీ లేదు. కానీ దేశ ప్రజలు మాత్రం ఏ మాత్రం చలించకపోగా, శాస్త్రవేత్తలకే ధైర్యం చెప్పారు. దేశ ప్రజల్లో ఇంత నిబ్బరం, ఇంతటి పరిణతి ఎట్లా సాధ్యమైంది? ఈ దేశానికి రోదసీ ప్రయోగాలు కొత్తకాదు. ఆర్యభట్ట మొదలుకొని గత యాభై ఏండ్లుగా అంతరిక్ష ప్రయోగాలు సాగుతూనే ఉన్నాయి. వాటిని కొన్నితరాల దేశప్రజలు గర్వంగా తిలకిస్తూనే ఉన్నారు. దేశ ప్రజలు ఈ చంద్రయాన్-2ను తమ అంతరిక్ష పరిశోధనా యానంలో మరో ముందడుగుగా భావించారు. ఈ ఒక్క తప్పటడుగు వారికి కలత పెట్టలేదు. స్థూలంగా దేశ ప్రజలు ఈ అంతరిక్ష ప్రయోగాలను శాస్త్ర విజ్ఞాన అన్వేషణలో భాగంగా చూస్తున్నారే తప్ప మరే దురభిమానం వారిలో లేదు. సోవియెట్ యూనియన్ సహకారంతో 1969 ఆగస్టులో తొలి ఉపగ్రహం ఆర్యభట్టను ప్రయోగించడం ఇప్పటికీ మన దేశ ప్రజలకు ఒక మధురానుభూతి. సోవియెట్ సహకారంతోనే అంతరిక్షంలో అడుగులు పెట్టిన భారతీయ తొలి వ్యోమగామి రాకేశ్ శర్మ అక్కడి నుంచి ప్రధాని ఇందిరాగాంధీతో మాట్లాడటాన్ని దేశ ప్రజలు టీవీలలో చూసి ఉప్పొంగిపోయారు. దేశం ఐదు దశాబ్దాలలో సాగించిన అంతరిక్ష పరిశోధనా ప్రయాణంలో ప్రతి ఒక్కటీ ఒక మైలురాయి. చంద్రయాన్-2 ప్రయోగం పూర్తిగా విఫలం కాలేదు. ఆర్బిటర్‌ను చంద్రుడి సమీప కక్ష్యలో ప్రవేశపెట్టడంలో విజయవంతమయ్యాం. ఆర్బిటర్ నుంచి లాండర్ విడివడి చంద్రుడికి అత్యం త సమీపంగా దాదాపు రెండు కిలోమీటర్ల వర కు చేరుకోగలిగింది. చివరిదశలో ల్యాండర్ నియంత్రణ కోల్పోయింది. కానీ ఆర్బిటర్ విజయవంతంగా చంద్రుడి చుట్టూ చక్కర్లు కొడుతూనే ఉన్నది. నిర్దేశిత లక్ష్యానికి మించి ఈ ఆర్బిటర్ చంద్రుడి చుట్టూ దాదాపు ఏడేండ్లు పరిభ్రమిస్తూనే ఉంటుంది. చంద్రతలాన్ని అత్యంత సునిశితంగా ఫొటోలు తీసి పంపుతుంది. ఈ ఆర్బిటర్ పంపించే పటాల ద్వారా చంద్రుడి పరిణామం, అక్కడి నేల స్వభావం తెలుసుకోవ చ్చు. చంద్రుడిపై ఏయే ఖనిజాలున్నాయనేది తెలుస్తుంది. అక్కడ నీటి జాడలను అన్వేషించ డం అన్నిటి కన్నా ముఖ్యమైనది. భారత్ భవిష్యత్తులో చంద్రుడిపై శాశ్వత స్థావరాన్ని నిర్మించుకోవాలనే ఆలోచనలో ఉన్నది. ఈ విషయంలో అన్ని దేశాలూ ఆసక్తి చూపుతున్నాయి. ఆర్బిటర్ పంపించే సమాచారం మన దేశానికే కాదు, అమెరికాతో సహా ఇతర దేశాలకు ఎంతో విలువైనది. భవిష్యత్ పరిశోధనలకు పునాది వేస్తుంది. అమెరికా, రష్యా వంటి బడా దేశాలే అంతరిక్ష ప్రయోగాలలో అనేకసార్లు విఫలమయ్యాయి. ఇప్పటివరకు చంద్రుడిని కేంద్రంగా చేసుకొని సాగించిన 109 ప్రయోగాలలో 61 మాత్రమే విజయవంతమయ్యాయి. మిగతావి విఫలమైనా తదుపరి ప్రయోగాలు విజయవంతం కావడానికి బాటవేశాయి. ఇటీవలే ఇజ్రాయెల్ పంపించిన ల్యాండర్ కూడా పదిలంగా దిగడంలో విఫలమైంది.

చంద్రయాన్-2 మన దేశం స్వయంగా చేపట్టిన మొద టి యత్నం మాత్రమే. మన దేశం ఇంకా సాగించవలసిన ప్రయాణం ఎంతో ఉన్నది. గగన్‌యాన్ కార్యక్రమంలో భాగంగా త్వరలో మన వ్యోమగాములను రష్యాలో శిక్షణ ఇప్పించవలసి ఉన్నది. మన శాస్త్రవేత్తలు అంగారకుడిపై పరిభ్రమించే మరో ప్రయోగం మంగళ్‌యాన్-2 చేపడుతున్నారు. శుక్రుడిపై పరిశోధల కోసం శుక్రయాన్ ప్రయోగం కోసం రంగం సిద్ధమవుతున్నది. సూర్యుడి కాంతి వలయంపై ప్రయోగాల కోసం ఆదిత్య ఎల్1 ప్రయోగం చేపట్టబోతున్నాం. అంతరిక్షంలో శాశ్వత పరిశోధనా కేంద్రం నిర్మించుకునే ఆలోచన కూడా ఉన్నది. కొంచెం వెనుకా ముందయినా, అడపాదడపా తప్పటడుగులు పడ్డా, ఈ లక్ష్యాలన్నీ భారతీయ శాస్త్రవేత్తలు సాధిస్తారనడంలో సందేహం లేదు. అయితే శాస్త్రవేత్తల, సాంకేతిక నిపుణుల విజయాలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకునే వికృత పోకడ ఇటీవల ఎక్కువైంది.

## వినాయక ఉత్సవాలలో పాల్గొన్న కె.కె.రాజు



అక్కయ్య పాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 39వ వార్డు మాధవధార మరియు కళింగనగర్ లో జరిగిన అన్నసమారాదన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మరియు రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి ఈ కార్యక్రమంలో 39వార్డు అధ్యక్షురాలు పి.సునీత,రవికుమార్,నాంభాళ ఈశ్వరావు,రాజేష్,దమయంతి,సుమతి,లక్ష్మీ,39వార్డు నాయకులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**11వ వార్డులో...** : విశాఖ ఉత్తర నియోజకవర్గం 11వార్డు సీతమ్మధార,గ్రీన్ పార్క్ కోలనిలో,వినాయకుని గుడిలో జరిగిన అన్నసమారాదన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఈ కార్యక్రమంలో రమేష్ రాజు,మధులతానాయుడు,సుశీల,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**35వవార్డులో...** : విశాఖ ఉత్తర నియోజకవర్గం 35వ వార్డు కంచరపాలెం ఎర్రబిల్లివారి వీధి లో జరిగిన అన్నసమారాదన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఈ కార్యక్రమంలో 35వార్డు అధ్యక్షులు కట్టమూరి సతీష్,నూకరాజు,కె.చిన్న,బి.గోవింద్,జి.కృపా,35వార్డు నాయకులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు : మేకతోటి సుచరిత

కాకినాడ : ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నార ని రాష్ట్ర హెూంశాఖామాత్యులు మేకతోటి సుచరిత తెలుపారు. బుధవారం కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ఉమెన్ సేఫ్టీ ఇన్ సైబర్ స్పేస్ అవ గాహన కార్యక్రమం జరిగింది. ఈ అవగాహనా కార్యక్రమాన్ని రాష్ట్ర హెూంశాఖ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి మేకతోటి సుచరిత మాట్లా డుతూ శాస్త్ర సాంకేతిక అభివ ృద్ధితో పాటు సమాజంలో సమస్యలు కూడా అభివ ృద్ధి చెందాయన్నారు. ముఖ్యంగా ఈ సైబర్ నేరాల వలన మహిళలు, చిన్నారులు బలిపసువులవుతున్నారన్నారు. సెల్ ఫోన్ ఉపయోగిం చేటప్పుడు ముఖ్యంగా మహిళలు, విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలన్నారు. మీకు తెలియకుండానే సైబర్ నేరగాళ్ళు మీ వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించే అవకాశం ఉందన్నారు. కొంత మంది సెల్ ఫోన్లు తీసుకుని మంచి మాటలు చెప్పి ఆ సెల్ లలో స్పైయాప్ లు సెల్ లో బిగించడం వలన ప్రతీ సమాచారం మూడవ వ్యక్తికి తెలుస్తుందన్నారు. ముఖ్యంగా విద్యార్థినుల తల్లిదండ్రులు జాగ్రత్తగా తమ పిల్లలను చూసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి కూడా ఏదైనా సమస్య ఉంటే తల్లిదండ్రులకు చెప్పా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైబర్ నేరగాళ్ళను పట్టు కోవడానికి 100, 112, 181 మరియు వాటాప్ నెం. 91212 11100 ద్వారా సమాచారాన్ని ఇస్తే పోలీస్ స్టేషన్ కి పోకుండానే తగిన విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు. ఎవరైనా సమస్యలు ఉన్నట్లైతే ఆయా నెంబర్లకు తెలియజేయాలని తెలిపారు. ఈ రోజుల్లో సైబర్ టెక్నాలజీ ఉపయోగించి నేరగాళ్ళు బ్యాంకుల్లో సొమ్మును స్వాహా చేస్తున్నారని, కాబట్టి తమ యొక్క వ్యక్తిగత సమాచారాన్ని, బ్యాంక్ ఎక్కౌంట్ నెంబర్లను తెలియచేయరాదని, ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి సుచరిత తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైబర్ మిత్ర, మహిళా మిత్ర ఏర్పాటు చేయడం ద్వారా ప్రతీ ఒక్క మహిళా మన రాష్ట్రంలో ఉండడం భద్రతగా భావించడం జరుగుచున్నదని అన్నారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి టి. వనిత మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని కానీ దానికి బానిస కాకుడదన్నారు. ప్రస్తుతం కంప్యూటర్, ల్యాబ్ టాప్, సెల్ ఫోన్ వంటివన్నీ ఒకే కోవలో వస్తాయన్నారు. లోగడ ఒక కుటుంబ వ్యవస్థలో కుటుంబ సభ్యులంతా ఒక చోట కూర్చుని మాట్లాడుకోవడం జరిగేదని, ఈ సెల్ ఫోన్లు వచ్చిన తరువాత ఎవరికి వారే కాలం గడుపుతున్నారన్నారు. టెక్నాలజీ ఎక్కువగా వాడడం వలన ముఖ్యంగా సమస్యలు ఎదుర్కొంటారని ఆమె అన్నారు. విద్యార్థినిలు తమ సమస్యలను తల్లిదండ్రులకు చెప్పాలని ఆమెచెప్పారు. తల్లిదండ్రులు కూడా పిల్లల పై కొంత సమయాన్ని గడిపి, వారు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా చూడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని అన్నారు. అమలాపురం యం.పి చింతా అనురాధ మాట్లాడుతూ సైబర్ మిత్ర, మహిళా మిత్ర వలన మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

## నిండుప్రాణాన్ని బలిగొన్న పబ్జిగేమ్

- తల్లిదండ్రులు మందలించారని
- మనస్తాపానికిగురై కుమారుడు ఆత్మహత్య
- ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందిన రోహిత్

గాజువాక: ముక్కుపచ్చలారని బాలుడి నిండుప్రాణాన్ని పబ్జీగేమ్ బలిగొంది. పబ్జిగేమ్ ఉచ్చులోపడ్డ కొడుకుని తల్లిదండ్రులు మందలించినందుకు మనస్థాపానికి గురైన కొడుకు బోయలోహిత్ (15) పురుగుల మందుత్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్సపొందుతూ చివరకు మంగళవారం తనువు చాలించాడు. 10వతరగతి చదువుకుంటున్న రోహిత్ సెల్ కావాలని అడిగితే సెల్ కొనిచ్చిన తల్లిదండ్రులకు పబ్జీగేమ్ మాయలో పడి ఆత్మహత్యకు పాల్పడి అల్లారు ముద్దుగా పెంచుకున్న తల్లిదండ్రులకు కన్నీరు మిగిల్చాడు. హృదయవిదారకరమైన ఈ సంఘటన పెదగంట్యాడ మండలం కోరాడ గ్రామంలో చోటు చేసుకుంది. మృతుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాలప్రకారం.......పెదగంట్యాడ మండలం కోరాడ గ్రామంలో నివాసం ఉంటున్న బోయవెంకటరెడ్డి దంపతుల కుమారుడైన బోయలోహిత్ 10వ తరగతి చదువుతున్నాడు. సెల్‌పోన్ కావాలని తల్లిదండ్రులను ఆడగడంతో సెల్ కొనిఇచ్చారు. దీంతో సెల్‌లోని పబ్జీగేమ్‌కు బానిసై, చివరకు చదువుకు కూడా దూరమైయ్యాడు. ప్రతీ రోజూ ఇదేపనిగా సెల్‌తో పబ్జి గేమ్ ఆడుకుంటూ చదువుకు దూరమవడంతో తల్లిదండ్రులు మందలించారు. తల్లిదండ్రులు మందలించారని బాలుడు రోహిత్ మనస్థాపానికి గురై గతనెల 20వతేదీన చీమల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు చికిత్సకోసం హుటాహుటిన డైరీఆసుపత్రికి తరలించారు. రెండురోజుల క్రితం పరిస్థితి విషమించడంతో బాలుడుని కెజిహెచ్‌కు చికిత్సకోసం తరలించారు. చికిత్సపొందుతూ మంగళవారం మృతిచెందాడని వైద్యులు నిర్ధారించడంతో చేతికి అందివస్తాడన్న కన్నకొడుకు ఇలా తనువు చాలిస్తాడని అనుకోలేదని, అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు అండగా ఉంటాడని అనుకుంటే అందని లోకాలకు వెళ్ళిపోయాడని తల్లిదండ్రులు కన్నీరుపర్వంతమయ్యారు. దీనిపై న్యూపోర్టు సి.ఐ.పైడిపునాయుడు పర్యవేక్షణలో కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రతీ ఒక్కరూ దైవచింతన కల్గివుండాలి

సింథియా: ప్రతీ ఒక్కరూ దైవచింతన కల్గివుండాలని, తద్వారా మనశ్శాంతితోపాటు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని పి.వి.యస్ హెల్పింగ్ హేండ్స్ ట్రస్టు వ్యవస్థాపకులు, పశ్చిమ నియోజకవర్గ జనసేన నాయకులు, డా.పి.వి.సురేష్ పేర్కొన్నారు. జీవీయంసీ 47వ వార్డు గణపతి నగర్ వాటర్ ట్యాంకు వద్ద శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయకచవితి పూజా మహెూత్సవాల సంధర్భంగా నవయువ స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి.వి.సురేష్ పాల్గొని అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆధ్యాత్మకతతో మెలగాలని, చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. యువతే దేశానికి వెన్నుముఖఅని యువత అభివృద్ది బాటలో నడిచిననాడే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. వినాయకచవితి సంధర్భంగా మన సాంప్రదాయాలైన ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేత రాయపురెడ్డి అనీల్, సత్తిబాబు, చిన్నారావు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో ఘనంగా 'ఓనం' ఉత్సవాలు

సింథియా: జీవీయంసీ 48వ వార్డులోని సెయింట్ ఆన్స్ కళాశాలలో ఓనం ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు, సిబ్బంది కేరళ సాంప్రదాయక దుస్తులతో సందడి చేసారు. కళాశాలను రంగవల్లికలతో తీర్చిదిద్ది, ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు చెందిన పండుగలను కలిసి చేసుకోవడంవలన ఆత్మీయబంధాలు బలపడతాయని అన్నారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జాతీయ సమైక్యతకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ ఇమాన్యువల్, ఎకడమిక్ కో-ఆర్డినేటర్ సిస్టర్ గెసిల్లా, సుపీరియర్ సిస్టర్ జయశీల, అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రవేటురంగ సంస్థలలో స్థానికులకు 75శాతం ఉపాది అవకాశాలు కల్పించాలి

సింథియా: ప్రభుత్వ, ప్రవేటురంగ పరిశ్రమలలో స్థానికులకు 75శాతం ఉపాది అవకాశాలను కల్పించాలని సిపియం నాయకులు యం.జగ్గునాయుడు డిమాండ్ చేసారు. ఉపాది సాధన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హెచ్‌పిసియల్ ప్రధాన ద్వారం వద్ద మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం వలన స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,అనారోగ్యంపాలవుతున్నారని, పట్టించుకునే నాధుడు కరువైయ్యాడని ఆవేదనలను వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలలో స్థానికులకు 75శాతం ఉపాది కల్పించాలని చట్టం చేసిందని దానిని హెచ్‌పిసియల్ అమలు చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. సుమారు 22వేల కోట్లతో విస్తరణ పనులు సంస్థలో జరుగుతున్న విస్తరణలో ఉపాది అవకాశాలను స్థానికేతరులకు కల్పించి, స్థానికులకు మొండిచెయ్యి చూపించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చట్టాన్ని హెచ్‌పిసియల్ అమలు చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని, కంపినీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాది సాధన కమిటీ నాయకులు పి.పైడిరాజు, టి.అప్పారావు, ఎం.ఆదినారాయణ, బి.ఎస్.ఆర్.మూర్తి, మహేష్, కిరణ్, ఎ.సత్యారావు, బి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబాను దర్శించిన యోగులు

శ్రీ ఇండోర్ యోగి

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఒక సాయిభక్తుడున్నాడు. ఆయన పేరు మాండలే. ఆయన అక్కడ సత్యసాయి సేవాసమితిని నడుపుతున్నారు. అక్కడ భజనలు, సేవా కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయి. కొన్ని వారాల నుంచి అక్కడ సమితికి క్రొత్త క్రొత్తవాళ్ళు రావటం ఆరంభించారు. మళ్ళీ వారం మరికొందరు క్రొత్తవాళ్ళు రావటం ఆరంభించారు. మళ్ళీ వారం మరికొందరు క్రొత్తవాళ్ళు వచ్చారు. మాండలేగారికి ఆశ్చర్యం కలిగింది. భజనలకు, సేవలకు ఇలా క్రొత్తవాళ్ళు ఎలా వస్తున్నారో తెలుసుకోవాలని ఆయన కు అనిపించింది.

మెల్లగా ఒకరిద్దరిని పలుకరించి సమితిలో జరిగే ఏ కార్యక్రమం వారు రావటానికి బాగా ఆసక్తి కలిగించిందో విచారణ చేశారు. వారు చెప్పిన సమాధానం మన ఊళ్ళో రైల్వే స్టేషన్‌లో ఒక యోగి కూర్చొని ఉన్నారు. ఆయన తన దగ్గరకు వచ్చిన ప్రతివారితో- ప్రతి గురువారం ఇక్కడ సత్యసాయి భజన జరుగుతున్నదని, తప్పకవెళ్ళి భజనలో, సేవలో పాల్గొనమని, ఆ విధంగా బాబా భజనల్లో, సేవల్లో పాల్గొంటే మీకు మంచి కలుగుతుందని చెప్తున్నారు. అందువల్ల మేము ఇక్కడ భజనలకు వస్తున్నాము అని వారు చెప్పారు.

మాండలేగారికి ఈ సమాధానాలు చాలా ఆశ్చర్యం కలిగించాయి. ఆయన వెంటనే బయలుదేరి వెళ్ళి ఇండోర్ రైల్వేస్టేషన్‌లో వెదికితే ఒకచోట ఒక మూల ఆ యోగి కనిపించారు. అప్పుడు మాండలేగారు ఆయనను సమీపించి ఆయన పాదాలకు నమస్కారం చేయ బోగా ఆ యోగ ఆయనతో 'అక్కడ ఆగు, దగ్గరకు రాకు. రెండు నియమాలు చెప్తున్నాను. వాటిని నీవు పాటించదలచు కుంటే దగ్గరకు రా. ఒకటి నా పాదాలపై పడవద్దు. రెండవ విషయం నన్ను నీ పాదాలకు నమస్కారం చేసుకోనీ' అన్నారు. అందుకు మాండలే 'అయ్యా! మీరు గొప్ప యోగులు. మీవంటి మహనీయుల పాదాలకు ప్రణా మం చేయాలని మన సంప్రదాయం చెబుతోంది. మీరు అడ్డగి స్తున్నారు. పైగా మీరు నాకు నమస్కారం చేయటమేమిటి? ఇది మరింత పెద్ద తప్పు కదా' అన్నారు.



అప్పుడు ఆ యోగి మాండలేతో- 'సరే, నా వృత్తాంతం చెప్తాను విను. 1960 ప్రాంతాలలో నేను హిమాలయాల్లో శివానందస్వామి ఆశ్రమంలో ఉన్నాను. అప్పుడు నాకు ఏడు సంవత్సరాల వయస్సు వుంటుంది. అప్పుడు ఒకనాడు ఒక ఉత్సవ వాతావరణంలో మా గురువుగారైన శివానందస్వామి అందరి ఎదుట ఒక అందమైన యువకుని పాదములకు నమస్కారం చేశారు. నాకప్పుడు ఇంత పెద్దాయన ఇంత చిన్న యువకుని పాదాలకు నమస్కారం చేస్తున్నారే, ఈ యువకుడు ఎవరు? అని అనుకున్నాను. ఆ దృశ్యం నా మనస్సులో చెరగని ముద్రవేసింది.

కాలక్రమంలో నాలో ఉప్పొంగే ఆధ్యాత్మిక తృష్ణను అణచుకోలేక ఒక గురువు సలహానుసరించి, హిమాలయాల ఎగువకు వెళ్ళి అక్కడ ఒక గుహలో తపస్సు చేసుకొంటూ ఉన్నాను. నేను తపస్సమాధిలో ఉన్నప్పుడు నాకొక దివ్య మంగళ మూర్తి చాలా తరచుగా కనిపిస్తూ ఉండేవారు. ఆయన నా తపన జీవితానికి మార్గదర్శకత్వం వహిస్తున్నారని నాకు అర్థమయింది. వారు నాతో చక్కని ఆధ్యాత్మిక విషయాలు మాట్లాడుతూ నాకు ధైర్యం చెప్తూ ఉండేవారు. కాని ఆయన ఎవరో నాకు తెలియలేదు. ఆయనే ఇదివరకు శివానంద ఆశ్రమానికి వచ్చిన మహానుభావుడు, ఆ దివ్యసుందరమూర్తికే మా గురువుగారు శివానందస్వామి పాదనమస్కారం చేసింది అని గుర్తుకు వచ్చింది. ఒకరోజున నేను హిమాలయ పర్వతాల దిగువకు వచ్చి హృషీకేశ్‌లో జపమాలలు అమ్ముతున్న షాపులో ఏవో వస్తువులు

సంకీర్తన

కొనుక్కుందామని చూస్తే ఆ షాపులో నాకు నిత్యము ధ్యానంలో కనిపిస్తూ, నన్ను ఆధ్యాత్మికంగా నడిపించే ఆ మహాపురుషుని ఫోటో ఒకటి చిన్నది కనిపించింది. అప్పుడు షాపు యజమానిని ఆ ఫోటోలో ఉన్నది ఎవరు అని అడిగాను. అందుకతడు 'ఆయన నా దేవుడు!' అన్నాడు. అప్పుడు నేను షాపు యజమానిని మళ్ళీ మళ్ళీ అడిగితే అతడు 'ఆయన భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారు! ఆయన ఆంధ్రదేశంలో పుట్టపర్తిలో ఉంటారు!' అని చెప్పాడు. అప్పుడు నేను ఎలాగైనా ఆ దేవుణ్ణి భౌతికంగా చూడాలి అని తపించిపోయి హృషీకేశ్ నుంచి రైలులో ఢిల్లీ వచ్చి, ఢిల్లీ నుంచి మద్రాస్ వచ్చి, మద్రాస్ నుంచి ధర్మవరం చేరు కున్నాను. ఆ రాత్రి బాగా ప్రొద్దుపోవటం వల్ల ధర్మవరం రైల్వే స్టేషన్‌లో పడుకున్నాను. మరునాడు ఉదయమే ప్రశాంతినిలయం బయలుదేరా లనుకున్నాను. ...సశేషం



బాబ్జి

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాడి పశువులకు టీకాలు వేయించాలి

## గవరవరం పశువైద్యాధికారి డాక్టర్ టి.ప్రశాంత్

చోడవరం : వర్షాకాలంలో పశువులకు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ఉండేందుకు రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని గవరవరం పశువైధ్యాధికారి డాక్టర్ టి.ప్రశాంత్ తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో పశువైద్య శిభిరాన్ని బుధవారం నిర్వహించారు. పశు సంవర్ధకశాఖ, ప్రాంంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక రైతులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి,పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం డాక్టర్ శ్రీలతావాణి,వెటర్నరీ అసిస్టెంట్ టి.కృష్ణకుమార్, ప్రవీణ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న గవరవరం పశువైధ్యాధికారి టి. ప్రశాంత్

# రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి



## - వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

దేవరాపల్లి : ఈ నెల 13,14,15 తేదీల్లో కృష్ణ జిల్లాలోని చల్లపల్లిలో జరుగుతున్న ఏ పి వ్యవసాయ కార్మిక సంఘము రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలనీ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘము ప్రధాన కార్యదర్శి డి .వెంకన్న పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తు మండలంలోని వాలాబు పంచాయతీలో బుధవారం పర్యటించి సంఘము జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ప్రతి పేద కుటంబానికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలని, ఉపాధి కూలీలకు మూడు వందలు కూలి ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని పటి ష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహా సభలకు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘము జిల్లా ఉపాధ్యక్షులు సి హెచ్.రాజు, కె.సన్యాసి, సి.హెచ్.రాంబాబు, టి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం ఈఓకి అభినందనలు తెలిపిన సింహాచలం వైఎస్ఆర్సీపీ నాయకులు



సింహాచలం: శ్రీ సింహాచలం దేవస్థానం ఆలయ ఈఓగా ఇటీవల నియమితులైన ఎం.వెంకటేశ్వరరావుని సింహాచలం వైఎస్ ఆర్సీపీ నాయకులు బుధవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా పూలమాల శాలువాతో సత్కరించి శుభా కాంక్షలు తెలియజేస్తూ భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ ఆలయాన్ని అభివృద్ది పథంలో నడపాలని కోరారు ఈ కార్యక్రమంలో 72 వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు వైసీపీ నగర ప్రధాన కార్యదర్శి నక్కా ఆనంద్ శ్రీనివాస్ వర్మా కార్యదర్శి మద్ది వరహాల రెడ్డి లోగీసా మాధవ గంట్ల కిరణ్ సిరిపురపు కృష్ణ తెడ్లపు మహేష్ కిషోర్ రెడ్డి ఆదిరెడ్డి విష్ణు కుమార్ రెడ్డి లండా శ్రీను తదతరులు పాల్గొన్నారు.

# మూడు విడతల్లో ప్లాస్టిక్ వ్యర్ధాల నిషేధంపై స్వచ్ఛతే సేవ



## - జివిఎంసి కమిషనర్ డా.జి. సృజన

విశాఖపట్నం : స్వచ్ఛతే సేవ కార్యక్రమం స్వచ్ఛభారత్ మిషన్ సూచనలననుసరించి సెప్టెంబరు 11 నుండి అక్టోబరు 27 వరకు ప్రజలను చైతన్యవంతం, భాగస్వాములను చేయడం లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. రైల్వేన్యూకాలనీ లోని కమలా నెహ్రూ ఉన్నత పాఠశాలలో విద్యార్ధులను చైతన్యవంతం భాగస్వాములను బుధవారం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ ఆదేశాల ప్రకారం మొదటి విడతలో సెప్టెంబరు 11 నుండి అక్టోబరు 1 వ తేది వరకు ప్లాస్టిక్ నిషేధంపై సంసిద్ధత, చైతన్య వంతం చేసే కార్యక్రమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. రెండవ దశలో అక్టోబరు 2 వ తేదీన ప్లాస్టిక్ వేస్ట్ తొలగింపుపై ఉద్య మంలా శ్రమదానం కార్యక్రమం నిర్వహిస్తారు. మూడవదశలో అక్టోబరు 3 నుండి 27వ తేదివరకు సేకరించిన ప్లాస్టిక్ వ్యర్ధాలను రీసైకిల్/ డిస్పోజబుల్ చేయడం ద్వారా ప్లాస్టిక్ రహిత దినంగా నిర్వహించాలని కోరారు. ప్రధానమంత్రి పిలుపు మేరకు ప్లాస్టిక్ వ్యర్ధాల నిషేధం. రీసైకిల్‌పై ప్రజలు భాగ స్వాములై విజయ వంతం చేయాలని పేర్కొన్నారు. అక్కయ్య పాలెం ఎన్.జి.జి.ఓస్ కాలనీ హైస్కూల్, డాబా గార్డెన్ ఆర్.బి.యం. యం.పి స్కూల్, మల్కాపురం హైస్కూల్ నందు ప్లాస్టిక్ వ్యర్ధాల నివారణ, నిషేధంపై విద్యార్ధులను చైతన్యవంతం కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్-3 విశ్వనాధ సన్యాసి రావు, పి.డి యుసిడి వై.శ్రీనివాసారావు, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# 897 కేజీల గంజాయి పట్టివేత

నర్సీపట్నం : గొలుగొండ మండలం ఏటిగైరంపేట వద్ద నర్సీపట్నం రూరల్ పోలీసులు 897 కేజీలు గంజాయిని పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను రూరల్ సిఐ కె.అప్పలనాయుడు అందించారు. ముందస్తు సమాచారం మేరకు ఏటిగైరంపేట వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చింతపల్లి నుంచి వస్తున్న ఐచర్ వ్యాన్‌ను తనఖీ చేయగా గంజాయి బయట పడిందన్నారు. చింతపల్లి ఏజెన్సీ నుంచి ఇతర ప్రాంతాలకు గంజాయిని తరలిస్తు న్నామన్నారు. దీనికి సంబంధించి పి.రమేష్‌బాబు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిన గంజాయి 897 కేజీల 680 గ్రాములు ఉందన్నారు. గంజాయి తరలిస్తున్న ఐచర్ వ్యాన్ సీజ్ చేసి అదుపులోకి తీసుకున్న వ్యక్తి నుంచి ఒక కీప్యాడ్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ గంజాయి తరలింపు వెనుక మరికొంత మంది ఉన్నారని వారి కోసం తీవ్రంగా గాలిస్తున్నామని చెప్పారు. ఈ దాడిలో గొలుగొండ ఎస్సై ఎం. నారాయణరావు, హెచ్‌సి కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నసంతర్పణ కార్యక్రమానికి విశేష స్పందన

అనంతగిరి : మండల కేంద్రమైన అనంతగిరిలో బుధవారం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో వర్తక సంఘం, స్థానిక యువత అంతా కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు దీనికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది సుమారు 700 మంది భక్తులు ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నట్లుగా నిర్వాహకులు తెలిపారు మండల నలుమూలల నుంచి భక్తులు తరలి రావడంతో కార్యక్రమం విజయవంతం అయిందని. నిర్వాహకులు చెప్పారు అదేవిధంగా వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు రాజు,శ్రీను, సాయి, వెంకటేష్, చందూ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా కప్ సాఫ్ట్‌బాల్ పోటీలకు సాయి సింధూజ ఎంపిక



కాకినాడ రూరల్ /కరప : ఆసియా కప్ సాఫ్ట్‌బాల్ అండర్ 17 బాలికల విభాగంలో తూర్పుగోదావరి జిల్లా కరప మండలం పెద్దాపురప్పాడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని పెద్దిరెడ్డి సాయి సింధూజ ఎంపికైనట్లు ఆపాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బివివిఎస్‌వి.ప్రసాద్ తెలిపారు. భారత దేశం తరుపున రెండు విడతలుగా ఎంపికలు జరుగగా ఆగష్టు 6,7 తేదీలలో మధ్య ప్రదేశ్‌లో ఇండోర్‌లో జరిగిన అన్ని రాష్ట్రాల బెస్ట్ ప్లేయర్స్ పాల్గొనగా మొదటి ఎంపికలో 25 మంది క్రీడాకారిణులనుల ఎంపిక చేయడం జరిగిందని,రెండవ విడతలో గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో 25 మందిలో 16 మందిని ఎంపిక చేసారన్నారని ప్రసాద్ తెలిపారు.ఏపీ,రాజస్థాన్,తెలంగాణా 3 రాష్ట్రాల శిక్షణా శిభిరాలలో సామి సింధూజ పాల్గొంటుందన్నారు.ఈ పోటీలు చైనాలోని వైలాంగ్ బేస్‌బాల్, సాఫ్ట్ బాల్ స్టేడియంలో నవంబర్ 5నుంచి9 వరకు జరుగుతాయన్నారు. ఈ పోటీలలో తమ పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న సాయి సింధూజ పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, విద్యాకమిటి సభ్యులు సాయి సింధూజకు శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యా యుడు ప్రసాద్‌ను అభినందించారు. అలాగే సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఇండియా సిఇఓ ప్రవీణ్ అనుకర్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఏపీ ప్రధాన కార్యదర్శిసిహెచ్ వెంకటేశ్వర్లు, తూర్పుగోదావరి జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సంగాని వెంకటేశ్వరరావు కార్యవర్గ సభ్యులు సింధూజకు అభినందనలు తెలిపారు.

# ఉమ్మడి భాగస్వామ్యంతోనే బాలల హక్కులకు రక్షణ

## ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సీతామహాలక్ష్మి



విశాఖపట్నం: ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థల పరస్పర సహకారంతోనే బాలల హక్కుల రక్షణ, వారి సంక్షేమానికి పెద్ద పీట వేయగలమని ఐసిడియస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సీతామహాలక్ష్మి అన్నారు. నూతన ప్రాజెక్టు డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సీతామహాలక్ష్మిని ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు సీతారాం అధ్యక్షతన, విశాఖ జిల్లా ఫోరం సభ్యులు బుధవారం ఎంవీపీ కాలనీ సంక్షేమ భవనంలో ఆమె కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలియజేశారు. అనంతరం సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు నిలుపుదల, బాల కార్మిక వ్యవస్థ నిలుపుదలతో పాటు బాలలకు ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ కార్యక్రమం నేరుగా తెలిపేలా కీలకపాత్ర ప్రభుత్వేతర సంస్థలు భుజ స్కందాలపై వేసుకుంటే నవ్య బాలల సమాజం నిర్మించవచ్చన్నారు. ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లాలో నిర్విరామంగా బాలల మధ్యే ఉంటూ తనదైన శైలిలో ముందకు వెళుతుండడం అభినంద నీయమన్నారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం మాట్లాడుతూ తమకు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల నుండి ఎటువంటి సహాయనిధి లేకుండానే సమాజంలోని బాలలకు ఫోరంకు తోచి, సహాయ సహకారాలతో అడుగులు వేస్తుండడం తృప్తి నిస్తోందన్నారు. బాలల దీవెనలు బ్రహ్మదేవుని దీవెనలతో సమానంగా సేవలు అందిస్తున్నామన్నారు. తమ ఫోరం జిల్లా శాఖ, ఐసిడిఎస్, ఐసిపిఎస్‌లకు బాలల హక్కుల రక్షణలో ఎల్లప్పుడు చేదోడు, వాదోడుగా సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి కె.ఎల్లయ్య, మహిళల కో-కన్వీనర్ జి.సత్యవతి, సహాయ కార్యదర్శి పి.శేఖర్, సభ్యులు బి.ఎల్.రెడ్డి, ఎస్.కె.పి.బేగం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో పందులు స్వైరవిహారం



పెద్దాపురం : వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాదులు సోకే ప్రమాదం ఉన్న నౌపద్యం పెద్దాపురం ప్రజల అరోగ్యం పరిరక్షించవలసిన పురపాలక సంఘం నిర్లక్ష్యం వహించడంతో ప్రజలు అంధోళన చెందుతున్నారు. వర్షాల వలన మురికి కాలువలు పొంగి, రోడ్లపైకి ప్రవహిస్తుంటే, మరోక వైపు పట్టణంలో పందులు విప రీతంగా స్వైరవిహారం, విచ్చలవిడిగా సంచరించడం జరుగుతుంది. దీని వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు సోకే ప్రమాదం ఉన్నదని పట్టణ ప్రజలు అందోళన చెందుతున్నారు. నిత్యం కిటకిటలాడే ప్రదాన మెయిన్‌రోడ్డు, అత్యంత వైభవంగా శుభకార్యాలు నిర్వహించే శ్రీ మట్టే ఆదినారాయణ, నాగమణి ఆర్యవైశ్య ప్రాంగణం, నిత్యం దైవదర్శనం చేసుకొనడానికి తరలివచ్చే శివాలయం ప్రాంగణం, ప్రతి స్థాత్మకంతమైన ముస్లింలు, నిత్యతం నమాజు చేసుకొనే మసీదు, ప్రాంతాలలో పందులు, విచ్చలవిడిగా సంచరించడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో నివసించే వారికి పన్నులు, పెంచడం, విధించడంపట్ల ఉన్న శ్రద్ధ, ప్రజల ఆరోగ్యం పరిరక్షించడం పట్ల లేకపోవడం భాదకరమని అంటున్నారు. ఇప్పటికై అధికారులు మోల్కోని, పట్టణం ప్రజలు సీజనల్ వ్యాదులకు బలికాకుండ, ఆరోగ్యం ప్రసాదించి అదుకోవాలని కోరుకుంటున్నారు.

# దుడ్డుపాలెం జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఎదురెదురుగా వస్తున్న ద్విచక్రవాహనాలు ఢీ కొని వ్యక్తి మృతి, ఇద్దరు పరిస్థితి విషమం



రాపేటి నాగేశ్వరరావు

చోడవరం : వెంకన్నపాలెం-సబ్బవరం ప్రధాన రహదారి దుడ్డుపాలెం జంక్షన్ వద్ద బుధవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసు కుంది. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని చోడవరం మండలం సి.భోగాపురం గ్రామానికి చెందిన రాపేటి నాగేశ్వరరావు(55) అక్కడికక్కడే మృతి చెందగా అదే గ్రామానికి చెందిన కర్రి వెంకట సత్యనారాయణకు తీవ్ర గాయాలు కాగా, దుడ్డుపాలెం గ్రామానికి చెందిన కోడి మత్స రాజు(35)తలకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో ఉన్నాడు. ప్రమాదం సంఘటన తెలిసిన వెంటనే చోడవరం ఎస్.ఐ, బి.లక్ష్మీ నారాయణ, టి.దివ్య ఘటనా స్థలానికి చేరుకుని క్షత గాత్రున్ని విశాఖ కె.జి.హెచ్‌కు తరలించారు. కాగా మృతి చెందిన నాగేశ్వరరావుకు భార్య లక్ష్మి,కుమారుడు శివ భాను రామకృష్ణ అప్పారావు, కుమార్తె విజయ ఉన్నారు. మృతుని కుటుంభీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగేశ్వరరావు,
తీవ్ర గాయాలతో పడి ఉన్న సత్యనారాయణ, మత్స్యరాజు



# ద్వారకా తిరుమల దేవస్థానంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఈవో, ఛైర్మన్

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు,ఛైర్మెన్ ఐ.వి.రోహిత్ బుధవారం ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో అభివ ృద్ధి చెందుతున్న విభాగాలలో ముఖ్యంగా పవర్ ఆఫీసు విద్యుత్ కేంద్రం,అన్నదానం మరియు అక్కడ అభివృద్ధి చెందుతున్న కొన్ని విభాగాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో డీఈ రామక ృష్ణ,ఏఈ వెంకటేశ్వరరావు, వర్క్ ఇన్ స్పెక్టర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వివేకానంద చికాగోలో ప్రసంగించి నేటికి 125 వసంతాలు



విశాఖపట్నం: వన్ టౌన్ లో ఉన్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ లో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులకు వ్యాస రచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు...ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్, విశాఖ అన్నదాత మట్టపల్లి చలమయ్య తనయులు మట్టపల్లి హనుమంతరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చికాగో విశ్వమత మహాసభలో..ఒక ప్రసంగంతోనే.. ప్రపంచంలో ఉన్న ప్రజలందరు భారతదేశం వైపు చూసేలా చేసిన మహనీయుడు వివేకానందుడు అని కొనియాడారు. ఆయన చికాగోలో ప్రసంగించిన..1893 సెప్టెంబర్ 11 ప్రపంచ చరిత్రలో మరుపురాని రోజు మారిందని అని అన్నారు. కార్యక్రమంలో సూరాడ అప్పారావు, బండారు గజపతి స్వామి, డిఎస్. అగర్వాల్. వాసుపల్లి ఉమాదేవి, పోలవరపు అప్పలకొండ, శీరం శ్రీనివాస్, కనక దుర్గ, నాగలక్ష్మి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ సరుకు అక్రమంగా తరలిస్తున వ్యక్తిపై కేసు నమోదు

గాజువాక: ప్రజాపంపిణీ సంస్థ ద్వారా పేదవారికి అందించే పిడిఎస్ బియ్యం, కందిపప్పును బుధవారం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని విజిలెన్స్ అధికారులు అదుపులోనికి తీసుకొని కేసునమోదు చేసారు. ఇందుకు సంబంధించిన వివరాలను సివిల్ సప్లై అధికారి వెంకటరమణ మీడియాకు వెళ్ళడిస్తూ...... ప్రభుత్వం ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందించే రేషన్ సరుకులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించామని తెలిపారు. గాజువాక హైస్కూల్ రోడ్ ప్రాంతంలో వైకుంఠం అనే వ్యాపారి సుమారు 23,00కేజీల బియ్యం, 90 కేజీల కందిపప్పు తరలిస్తున్నట్లు తెలియడంతో విజిలెన్స్ అధికారులు ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించామని తెలిపారు.

# ఘనంగా శ్రీలక్ష్మీ గణపతి హోమం

## - నేడు అన్న వితరణ



కాకినాడ /పిఠాపురం: తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం మిరపకాయలు వీధిలో శ్రీసిద్ధి వినాయక యువసేన మరియు వర్ధక సంఘం ఆధ్వర్యంలో 26వ నవరాత్రి (వినాయక చవితి) వార్షికోత్సవాలలో భాగంగా బుధవారం 99 మంది పుణ్యదంపతులతో శ్రీలక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు.అనంతరం స్వామి వారి వద్ద ఏర్పాటు చేసిన 108 కేజీల లడ్డూ ప్రసాదంకు వేలం పాట నిర్వహించారు.భక్తులు పోటా పోటీగా వేలంలో పాల్గొని పోటీపడ్డారు.

ఈ వేలంలో వినుకొండ నందీశ్వరావు రూ.1,08,999 లకు లడ్డూ దక్కించుకున్నారు, స్వామివారి మెడలో అలంకరించిన నోట్ల దండను గాలి నాగేశ్వరరావు రూ18,000లకు దక్కించుకున్నారు. గురువారం ఉదయం 11 గంటల నుండి భారీ అన్నసంతర్పణ ఏర్పాటు చేయబడింది 108 కేజీల లడ్డూ ప్రసాదం అన్నసంతర్పణలో భక్తులకు వినుకొండ నందీశ్వరావు చేతుమీదగా వితరణ చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రతీఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రు కావాలని కోరారు.

# అటవీ అమర వీరులకు ఘన నివాళి



కాకినాడ : విధి నిర్వహణలో అశు వులుబాసిన అటవీ శాఖ ఉద్యోగ అమరవీరులను స్మరించి ఆశాఖ ఉద్యోగులు ఘన నివాళులు అర్పించారు.జిల్లా కేంద్రం కాకినాడలోని ఆశాఖ కార్యాలయంలో జిల్లా అటవీశాఖా అధికారిణి నందని సలారియా ఇతర అధికారులు ,ఉద్యోగులు అమరవీ రులకు నివాళులర్పించారు. ఈసందర్భ ంగా డిఎఫ్ఓ సలారియా మాట్లాడుతూ ప్రజల రక్షణలోనే కాకుండా ప్రకృతి పరిరక్షణలో నిమగ్నమైన అటవీ ఉద్యోగులు విధినిర్వహణలో అశు వులుబాయడం శోచనీయమన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు సుమారు15 మంది ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేసారు.ప్రకృతి పరిరక్షణలో భాగస్వామ్యులైన తమకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని సూచించారు.అనంతరం కాకినాడ డివిజన్ అటవీ అధికారి శివకుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువత స్వామి వివేకానంద సాహిత్యాన్ని చదవాలి

## అకడమిక్ డైరెక్టర్ - డా॥ బి.ఈ.వి.ఎల్ నాయుడు



కాకినాడ: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో "స్వామి వివేకానందుని అభినందన కార్యక్రమం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఈ.వి.ఎల్ నాయుడు తెలియజేశారు. స్వామి వివేకానంద చికాగో సర్వమత సమ్మేళనంలో ఉపన్యసించి 125 సంవత్సరాలు అయిన సందర్భంగా స్వామి వివేకాందుని అభినందన కార్యక్రమం ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఈ.వి.ఎల్ నాయుడు స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ విద్యార్థి యువత పుస్తకాలతో మేధస్సును పెంపొందించు కోవడంలో సమయాన్ని కేటాయించాలని నైపుణ్యవంతులైన యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతారని అన్నారు. విద్యార్థి యువత నిద్రాణమైన ఆత్మశక్తిని మేల్కొలిపి శక్తి వంతులుగా తయారు కావాలని చెప్పిన స్వామి వివేకానందుని గురించి తెలుసుకుని ఆ సాహిత్యాన్ని చదవాలని అన్నారు. 1893 లో చికాగో సమావేశంలో మాట్లాడి నేటికి 125 సంవత్సరాలు గడిచాయని ఆయన ఇచ్చిన సందేశం విద్యార్థులు తెలుసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం శ్రీ రామకృష్ణ సేవా సమితి వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొన్న కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన 241 మంది విద్యార్థులను, కాకినాడ శ్రీ రామకృష్ణ సేవాసమితి వారు నిర్వహించిన కార్యక్రమంలో పత్ర సమర్పణ చేసిన 12 మంది విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఇదే రోజు ఆత్మహత్యల వ్యతిరేక దినం కావున యువత స్థిరమైన మనస్తత్వంతో ఉంటూ సమస్యలను ధృడ సంకల్పంతో ఎదుర్కోవాలని పలికిన వివేకానందుని సాహిత్యం యువతకు ఉపకరిస్తుందని అన్నారు. ఈ కార్యకమ్రాన్ని నిర్వహించిన ఎస్.ఎస్.ఎస్. బృందానికి ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా॥ ఎన్ శేషారెడ్డి, సెక్రటరీ కృష్ణ దీపక్ రెడ్డి,ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥బి.ఇ.వి.ఎల్ నాయుడు అభినందించారు. ఈ కార్యకమ్రంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ , ఎస్.ఎస్.ఎస్. అధికారులు టి.తేజేశ్వరరావు, ఎల్ దివాకరరావు, అధ్యాపకురాలు అమృతశేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 19న వాహనాల వేలం :ఎంవిఐ రవి కుమార్

కాకినాడ: రవాణా శాఖ తనిఖీలలో క్రమరాహిత్యంలో నిర్భందించిన ఆటో రిక్షా, ఎల్‌జివి, మోటార్ సైకిల్, మ్యాక్సీ క్యాబ్, ట్రాక్టర్అండ్ ట్రైలర్ వాహనాలను ఈనెల 19 ఉయదం 11గం॥లకు వేలం వేయడం జరుగు తుందని తూర్పుగోదావరి జిల్లా కత్తిపూడి రవాణా యూనిట్ అధికారి ఎవి.రవికుమార్ తెలిపారు.ఈ వాహనాలు తేటగుంట చెక్ పోస్ట్, కత్తిపూడి పాత చెక్ పోస్ట్ ,ఏపీఎస్ఆర్టీసీ తుని డిపోలలో బహిరంగ వేలం వేయడం జరుగుతుందన్నారు.నిబంధనల ప్రకారం వాహన యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని వాటి యజమానులు, ఫైనాన్స్ కంపెనీలు స్పందించకపోవడంతో వేలం వేయడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొన దలచినవారు రెండు రోజుల ముందుగా వాహనాలను ఆయా ప్రదేశాలలో చూసుకొని వేలం జరుగు రోజున రూ.2వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.వేలం దక్కించుకున్నవారు వ్యాట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఈ వాహనాలు రద్దు మాత్రమేనని వీటికి ఏవిధమైన పత్రాలు ఇవ్వడం జరగదని రవికుమార్ తెలిపారు.

# ఈ నెల 14 నుండి 20 వరకు ప్రధానమంత్రి మోడీ సేవా సప్తాహ్



విశాఖపట్నం: బీజేపీ నగర కార్యాలయంలో బుధవారం సాయంత్రం నగర పదాధికారుల సమావేశం జరిగింది. నగర అధ్యక్షులు వీ నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, విశాఖపట్నం మాజీ ఎంపీ డా.కంభంపాటి హరిబాబు విచ్చేసారు. ఈ సందర్భంగా డా.కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఈ నెల 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు సేవా సప్తాహ అనే కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సేవ సప్తాహ కన్వీనర్, నగర ఉపాధ్యక్షులు రూపాకుల రవికుమార్ ఆధ్వర్యంలో 14న లాసన్స్ బే బీచ్ పార్క్ సమీపంలో స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం, 15న మొక్కలు నాటే కార్యక్రమం, 16న స్కూల్ వద్ద కంటి చికిత్స కార్యక్రమం, 17న బీజేపీ నగర కార్యాలయంలో వికలాంగులకు కృత్రిమ అవయవాల వితరణ మరియు చక్రాల కుర్చీల పంపిణీ, 18న బీజేపీ నగర కార్యాలయంలో రక్తదాన శిబిరం, 19న దండుబజార్ జీవీఎంసీ పాఠశాల విద్యార్థులకు వినికిడి పరీక్షలు నిర్వహించడం మరియు 20న ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న దుకాణాల వద్ద ప్లాస్టిక్ వినియోగం రద్దుపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారని తెలిపారు. సెప్టెంబర్ 11 వ తేదీ నుండి జరుగనున్న బూత్ కమిటీల నిర్మాణం, క్రియాశీలక సభ్యత్వ నమోదు తదితర విషయాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు, బీజేపీ అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, జాతీయ కార్యవర్గ సభ్యులు, సురేంద్ర మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగర పదాధికారులు పాల్గొన్నారు.

# శ్యామ్ ఇనిస్టిట్యూట్ సేవలు అభినందనీయం: హోం మంత్రి సుచరిత



కాకినాడ : రాష్ట్ర హోం శాఖ మంత్రి సుచరిత శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత గుంటూరి శ్యామ్ ను అభినందించారు. బుధవారం జిల్లా పర్యటన నిమిత్తం కాకినాడ వచ్చిన హోంమంత్రి సుచరితను శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత శ్యామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు స్వగృహంలో హోంమంత్రి సుచరిత ను శ్యామ్ పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కన్నబాబు శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత శ్యామ్‌ను పరిచయం చేశారు. అనతికాలంలోనే వేలాది మంది పోలీసులను తయారు చేసిన ఘనత శ్యామ్ దేనని మంత్రి కన్నబాబు వివరించారు. దీనిపై స్పందించిన హోంమంత్రి సుచరిత శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత శ్యామ్‌ను అభినందిస్తూ పదేళ్ల కాలంలో సుమారు 12 వేల మంది పోలీసు సిబ్బంది, అధికారులను తయారుచేయడం అభినందనీయమన్నారు.లాభాపేక్షతో కాకుండా సామాజిక దృక్పథంతో విద్యార్థులకు తగిన తర్ఫీదు ఇస్తూ విద్యావంతులుగా, పోలీసు ఉద్యోగులుగా తీర్చిదిద్దడం ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరింతమంది పోలీసులను తీర్చిదిద్దాలని ఆకాంక్షిస్తూ చిన్న వయసులోనే ఈస్థాయికి ఎదగడం శు భపరిణామమన్నారు. శ్యామ్‌ను అభినందించిన వారిలో రాష్ట్ర మంత్రి టి. వనిత,కాకినాడ ఎంపీవంగా గీతా విశ్వనాథ్,అమలాపురం ఎంపీ చింత అనురాధ, జి.వనిత తదితరులు ఉన్నారు.

## ఉచిత బస్సుపాస్‌ల పంపిణీకి ఆర్థిక చేయూతనందించిన గంగవరం పోర్టు

గాజువాక: ప్రభుత్వ ఉన్నతపాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచిత బస్సుపాస్ పంపిణీకోసం గంగవరం పోర్టు సంస్థ ఆర్థిక సహాయాన్ని అందజేసింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో గంగవరం పోర్టు సిఇఓ సాంబశివరావు (ఐపిఎస్), సిఓఓ వి.జనార్ధన్‌రావులు రావాణా అవసరాల నిమిత్తం ఏపిఎస్ఆర్టిసి రీజినల్ మేనేజర్ యేసుధనంనకు సంస్థ ప్రతినిధులు బి.బాలకృష్ణ, ఎల్‌పిఎస్ రాముునాయుడు సమక్షంలో చెక్కును అందజేసారు. ఈ సందర్బంగా సాంబశివరావు, జనార్దన్‌రావులు మాట్లాడుతూ సంస్థ పరిసర ప్రాంతంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, ప్రాథమికపాఠశాలలో చదువుకుంటున్న విధ్యార్దులకు సురక్షితమైన బస్‌సౌకర్యం ఉచితంగా కల్పించాలనే లక్ష్యంతో ఆర్‌టిసికి సహాయం అందజేయడం జరిగిందన్నారు.



హీరోయిన్- అవంతిక, ప్రొడ్యూసర్-విజయ్ డైరెక్టర్ -సంపత్, కెమెరామెన్ - వల్లి, హీరో - సందీప్, విలన్-పల్లా బాచి, ఆర్. పి .పేట రామలింగేశ్వర స్వామి ఆలయంలో మాణిక్ బాషా సినిమా షుటింగ్ జరిగింది. షుటింగ్‌కి ఎమ్మెల్యే గణబాబు క్లాప్ కొట్టారు ప్రారంభించారు.

# ఇగ్నో బి.ఎస్.సి. నర్సింగ్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

- బి.ఎస్.సి. నర్సింగ్ అడ్మిషన్ల కోసం ఇగ్నో ప్రకటన
- ఆన్‌లైన్ విధానం లోనే దరఖాస్తుల స్వీకరణ
- ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం ప్రత్యేక వెబ్ లింక్ ఏర్పాటు
- దరఖాస్తు స్వీకరణకు చివరి తేది. 10.10. 2019
- ప్రవేశ పరీక్ష నవంబరు 9 వ తేదీన

విశాఖపట్నం: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) 2020 జనవరి కి గాను పోస్ట్ బేసిక్ బి.ఎస్.సి. నర్సింగ్ కోర్సులో ప్రవేశాలకు ప్రకటన జారీ చేసింది. ఈ కోర్సులో ప్రవేశాలకు ప్రత్యేక ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. దానికి సంబధించిన దరఖాస్తుల స్వీకరణ ఆన్లైన్ లో ప్రారంభం అయ్యింది. ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తుల్ని స్వీకరిస్తారు. దీనికి సంబంధించి విశ్వవిద్యా లయం ఒక ప్రత్యేక వెబ్-లింక్ ప్రకటించింది.అది https://ignounursing.samarth.edu.in/ ఆసక్తి గల అభ్యర్థులు ఈ లింక్ లో ప్రవేశించి ఈ కోర్సుకి సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు పద్ధతులు, ఇతర వివరాలు తెలుసుకోవచ్చు. దానితో పాటుగా ఈ లింక్‌లో తమ అభ్యర్థిత్వాన్ని నమోదు చేసుకొని దాని ద్వారా ఫోటో, సంతకం, మొదలైనవి అప్‌లోడ్ చేసి ఫీజును వివిధ ఆన్‌లైన్ పద్ధతుల ద్వారా చెల్లించాలి. పూర్తి చేసిన దరఖాస్తుల్ని ఆన్‌లైన్ ద్వారా సమర్పించడానికి చివరి తేది అక్టోబర్ 10, 2019. అర్హులైన దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష ఎంపిక చేయబడిన పరీక్షా కేంద్రాల ద్వారా నవంబర్ 9, 2019, శనివారం నాడు నిర్వహించ బడుతుంది. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలోని 5 జిల్లాలో ఉన్న ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని ప్రాంతీయ కేంద్రం ఈ ప్రకటన ద్వారా తెలియ జేస్తుంది.



చలో ఆత్మకూరు సభకు బయల్దేరిన విశాఖ తెలుగుదేశం పార్టీ నేతలను మంగళగిరి వద్ద అడ్డుకున్న పోలీసులు.. అరెస్టు చేసి మంగళగిరి స్టేషనుకు తరలింపు. స్టేషన్‌లోనే తమ నిరసనను తెలియజేసిన విశాఖ జిల్లా మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మరియు విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ తదితరులు

# కోకాకోలా కార్మికుల సమస్యలు పరిష్కరించండి



విశాఖ సిటీః బుధవారం రోజున కోకో కోలా కంపెనీ, గాజువాక బ్రాంచ్ లో పనిచేస్తున్న 12మంది టిఎన్‌టియుసి యూనియన్ ఉద్యోగులు వారి యొక్క డిమాండ్స్ జీతాలు ఎలెవన్స్ పెంచాలని, సమాన పనికి-సమాన వేతనం, 26డ్యూటీలు అందరికి కల్పించాలని, సేఫ్టీ కల్పించాలని మరియు అందరిని సమానంగా చూడాలని మొదలగునవి నెరవేర్చాలని తే01-08-2019దీ న డ్యూటీ లేని సమయంలో ఉదయం 6:30గంల ఒక గంట కంపెనీ గేట్ కి ఎదురుగా నినాదాలు చేసిన కారణంగా అదే సమాయం నుండి విధులనుండి బహిష్కరించటం జరిగింది. ఈ విషయం పై వాళ్ళని డ్యూటీ లోకి తిరిగి తీసుకోవాలని మర్యాదపూర్వకంగా విశాఖ జిల్లా కలెక్టర్ వారిని కలిసి విజ్ఞాపన పత్రాన్ని ఇచ్చిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్.

## బెటాలియన్‌లో వినాయకుడు లడ్డు వేలం



మధురవాడ : మహా విశాఖ బక్కన్నపాలెం లోనున్న 16 వ %ఖుజూంజూ% బెటాలియన్ కమాండెంట్ వి. జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో బెటాలియన్ లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో గణనాధుని వద్ద ఉంచిన లడ్డును వేలం వేశారు. వేలం పాటలో హెచ్ సి.217 టి. మధుసూదన్ రావు రూ. 9516 కు లడ్డూను పాడుకున్నారు. ఈ సందర్భంగా జగదీష్ కుమార్ మాట్లాడుతూ ఆ గణనాథుడు ఆశీస్సులతో ఎల్లవేళలా ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. అనంతరం బెటాలియన్ ప్రాంగణంలో సిబ్బంది సహకారంతో గణేష్ నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## మా సమస్యలు పరిష్కారమయ్యాయి

### - సీఎం చర్యలు భేష్
### - 'స్పందన'పై ప్రజల స్పందన

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందన కార్యక్రమం అమలు తీరుపై అధికారులతో సచివాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో భాగంగా సమస్యలు పరిష్కరించామని చెప్తున్న వారిలో కొందరికి కాల్ చేసి అభిప్రాయాలు స్వీకరించాం. వీరిలో 59శాతం మంది తమ సమస్యలను బాగానే పరిష్కరించారని సంత ృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన 41 శాతం మంది ఆ సమస్యలను మరింత మెరుగ్గా పరిష్కరించవచ్చని అభిప్రాయపడ్డారు. 'జిల్లాలనుంచి కొంతమంది అధికారులను పిలిపించి వారు ఏ తరహా సమాధానాలు ఇచ్చారో వారికే చూపించి కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వో, ఎంపీడీఓలతో వర్క్‌షాప్ నిర్వహిస్తాం. మానవత్వం అనేది ప్రతి చర్యలో, ప్రతి అక్షరంలో కనిపించాలి. లేకపోతే వ్యవస్థ ఎందుకు నడుస్తుందో.. అర్థం కాని పరిస్థితి వస్తుంది. వినతులు ఇవ్వడానికి వచ్చే ప్రజలపట్ల కొన్నిచోట్ల సిబ్బంది సవ్యంగా ప్రవర్తించడం లేదన్న ఫిర్యాదులూ వస్తున్నాయి. ఇలాంటి కేసులు 2 నుంచి 5 శాతం వరకు ఉన్నాయి. వాళ్ల ఓట్లు వేస్తేనే మనం ఈ స్థాయికి వచ్చాం. మనం సేవకులమే కానీ, పాలకులం కాదు. ఈ విషయంపై కలెక్టర్లు అంతా ఎమ్మార్వోలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడాలని కోరుతున్నా. పనిభారం వల్లో, మరే ఇతర కారణాలవల్లో ఇలాంటివి తలెత్తకుండా, గొప్ప ఆశయంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్న విషయాన్ని మరిచిపోవద్దని' స్పందన స్ఫూర్తి తగ్గకుండా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించిన పరీక్షలను అద్భుతంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లను సీఎం ప్రశంసించారు.

**ఉగాది నాటికి 25 లక్షల ఇళ్ల స్థలాలు**

అక్టోబరు నుంచి ప్రారంభం కానున్న వైఎస్సార్ కంటి వెలుగుపైనా ద ృష్టి పెట్టాలి. ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి. అక్టోబరు 2 న గ్రామ, వార్డు సచివాలయాలు ప్రారంభిస్తున్నాం. డిసెంబర్ 1 నుంచి కొత్త పెన్షన్లు, కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనున్నాం.




## ఐజిబిసి పోటీలలో గీతం
# ఆర్కిటెక్ట్ జట్లు విజయం



సాగర్‌నగర్: హరిత కట్టడాలను ప్రోత్సహించే ఉద్దేశ్యతో ఆర్కిటెక్చర్ విద్యను అందించే కళాశాలలకు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) ఇటీవల నిర్వహించిన వివిధ పోటీలలో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అద్యాపకులు, విద్యార్థులు ప్రతిభ కనబరిచి ట్రోఫీలను అందుకున్నారని డైరక్టర్ ప్రొఫెసర్ మోహన్ తెలిపారు. విద్యార్థుల విభాగంలో ఎమ్ఆర్క్ విద్యార్థి నరేంద్ర మందాలా ప్రధమస్థానంలో నిలవగా, అద్యాపకుల విభాగంలో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అసోసియేట్ ప్రొఫెసర్‌లు టి.వి.సుబ్బారావు, రవికాంత్‌రెడ్డి, రూపాజివాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు జ్యోతిమిశ్రో, లక్ష్మీ హేమంత, బి.వి.హెచ్. చాతుర్యలకు బహుమతులు లభించాయని డైరక్టర్ వెల్లడించారు. కాగా విద్యార్థుల, అద్యాపకుల ప్రతిభను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ అభినందించారు.

## ఆర్థిక వ్యవస్థ అద్భుతం.. మరి ఉద్యోగాలు ఎక్కడ..?

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆటో మొబైల్ రంగం ఒడిదుడుకులపై చేసిన వ్యాఖ్యలు, దేశంలో ఆర్థిక మంద గనంపై, ప్రధానమంత్రి నరేంద్రమోదీని కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ తీవ్రంగా విమర్శించారు. సింఘ్వీ ట్విటర్ ద్వారా 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని తీర్చిదిద్దుతామని ఇచ్చిన హామీని ఎలా నెరవేరుస్తారని మోదీని ప్రశ్నించారు. 'మోదీజీ ట్విట్టర్ ఫాలోయర్లు 50 మిలియన్లు దాటింది. ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ దాటుతుందని చెబుతున్నారు? మరి ఎందుకు యువకు లకు ఉద్యోగాలు రావడం లేదు..? దీనికి కూడా విపక్షాలే కారణమంటారా? ఉబర్, ఓలా వచ్చి అంతా నాశనం చేసింది' అని సింఘ్వీ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. 'మంచి జరిగితే మేమే చేశామని చెడు జరిగితే ఇతరులే చేశారని చెప్పడం, ప్రజలు మిమ్మల్ని అలాంటపుడు ఎందుకు ఎన్నుకోవాలి అని మరో ట్వీట్‌లో సింఘ్వీ వ్యంగ్యంగా విమర్శించారు.

## అవినీతిలేని పాలనే
# సీఎం జగన్ ధ్యేయం

### ఆదరణ పథకం లబ్ధిదారులకు పనిముట్లు పంపిణీ
### ప్రతిపక్షాలు ఓర్వలేకే విమర్శలు చేస్తున్నాయి
### రాష్ట్ర పర్యాటక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం: భీమిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల లబ్ధిదారులకు ఆదరణ పథకం పనిముట్లు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పర్యాటక, యువజన విభాగం శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. భీమిలి నియోజకవర్గం ఆదరణ పథకం లబ్ధిదారులకు అన్ని వృత్తులకు సంబంధించి 110 పనిముట్లు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో పారదర్శకమైన పాలన అందిస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని చెప్పారు. మూడు నెలల్లో నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దే అన్నారు. రాష్ట్రాన్ని అభివ ృద్ధి పధంలో నడిపించేందుకు జగన్మోహనరెడ్డి పోరాడుతున్నారని అన్నారు . రాబోయే రోజులలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నారని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి లేని పాలన కోసం జగన్ పాటుపడతున్నారని చెప్పారు. భవిష్యత్తులో ఇంకా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అందించేందుకు జగన్మోహనరెడ్డి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతి ఏటా పేదలకు 5 లక్షలు ఇండ్లస్థలాలు అర్హులైన నిరుపేదలందరికీ 75 గజాల వంతున ఇండ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ త్వరలోనే ప్రారంభం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ పి వెంకట రమణ, తహసిల్దార్ కె వి ఈశ్వరరావు, జోనల్ కమీషనర్ సి.హెచ్.గోవిందరావు, సహాయ వ్యవసాయ సంచాలకులు సి.హెచ్.సుబ్రమణ్యం, వైకాపా నాయకులు దాట్ల పెదబాబు, బంక సత్యం, యలమంచిలి సూర్యనారాయణ, దౌలపల్లి ఏడుకొండలు, గాడు శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. వెంకటరమణ, భీమిలి నియోజకవర్గం, మండల, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంటిసిలు , బూత్ కమిటీ కన్వీనర్‌లు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com